చరిత్ర

జానపద సాహిత్యం వీరగాధలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

జానపదసాహిత్యం - వీరగాథలు

డా॥ తంగిరాల సుబ్బారావు

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భమున ప్రచురితము

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ

పరిచయము

ఇరువై శతాబ్దాల తెలుగు చరిత్ర సంస్కృతి పునాదులపైన నిర్మింప బడ్డ తెలుగు జాతి సమైక్యతను సర్వతోముఖాభివృద్ధిని పటిష్ఠం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాక్షసనామ సంవత్సర ఉగాది (1975 ఏప్రిల్ 12వ తేదీ) నుండి వారం రోజులపాటు ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతున్నవి. ఈ మహాసభల ఏర్పాట్లకుగాను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు అధ్యక్షులుగాను, విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణరావుగారు నిర్వాహకాధ్యక్షులుగాను ఒక సంఘం ఏర్పడింది. ఈ సందర్భంగా 1975 సంవత్సరాన్ని తెలుగు సాంస్కృతిక సంవత్సరంగా పరిగణించడం జరుగుతున్నది.

ప్రపంచ మహాసభలకు నాందిగా రాష్ట్రంలోని పలు ప్రదేశాలలోను, ఢిల్లీలోను సంగీత, నాటక, నృత్య, జానపద కళోత్సవాలను నిర్వహించే బాధ్యతను, ఆయా కళారంగాలకు సంబంధించిన గ్రంథాలను ప్రచురించే బాధ్యతను స్వీకరించవలసిందని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీని ప్రపంచ తెలుగు మహాసభల కార్యవర్గం కోరింది. ఈ కార్యక్రమం క్రింద అకాడమీ విజయవాడలో నాటకోత్సవాన్ని, అనంతపురంలో వీధినాటకం సదస్సును, నిజామాబాద్‌లో నృత్యోత్సవాన్ని, తిరుపతిలో సంగీతోత్సవాన్ని ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ జానపద, నాటక కళోత్సవాన్ని నిర్వహించింది,

ఈ సందర్భంలో సంగీత, నృత్య, నాటక, చలనచిత్రాలకు సంబంధిం చిన గ్రంథాలను ప్రచురించే అవకాశం కల్పించి, అకాడమీ గ్రంథ ప్రచురణ కార్యక్రమానికి ప్రపంచ తెలుగు మహాసభల కార్యవర్గం దోహదం చేసింది. అందుకు వారికి మేమెంతో కృతజ్ఞులం. ఈ అవ కాశాన్ని పురస్కరించుకొని ప్రచురించిన అనేక గ్రంథాలలో ఈ "జానపదసాహిత్యం- వీరగాథలు" ఒకటి. ఈ గ్రంథాన్ని రచించిన డా॥ తంగిరాల సుబ్బారావుగారికి మా ధన్యవాదాలు.

జె. బాపురెడ్డి
స్పెషల్ ఆఫీసర్
ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ.

ముందు మాట

ఎన్నో ఏళ్లుగా అనుకొంటున్న ప్రపంచ తెలుగు మహాసభలు జరుగ నున్న పర్వ సమయం ఆసన్నమవుతున్నది. ప్రపంచంలోని తెలుగువారి ప్రతినిధుల నందరినీ ఒకచోట సమీకరించవలెనని పెద్ద లందరూ కన్నకలలు ఫలిస్తున్న శుభసమయమిది. రాబోయే ఉగాది రెండు వేల అయిదువందల సంవత్సరాల తెలుగు జాతి చరిత్రలో మరపురాని మధుర ఘట్టము కాగలదు.

క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దికి చెందిన శాతవాహన రాజుల కాలంనుంచి తెలుగు ప్రజలకు ఒక విశిష్టమైన చరిత్ర ఉన్నది. భారత దేశంలో తెలుగు మాట్లాడే ప్రజలు దాదాపు ఐదు కోట్లకు పైగా ఉన్నారు. హిందీ మాట్లాడే వారి తరువాతి స్థానం తెలుగువారిదే. బౌద్ధపూర్వయుగంనుంచి ఇటీవల బ్రిటిష్ సామ్రాజ్యపరిపాలనా యుగం వరకూ తెలుగువారు పెద్దఎత్తున ప్రపంచం నలుమూలలకూ వలస వెళ్లడం జరిగింది. అట్లా వెళ్లిన తెలుగువారు తమ భాషా సంస్కృతీ సంప్రదాయాలను ఆ యా జాతీయ జీవన విధానాలతో మేళవించి, వాటిని సుసంపన్నం చేస్తూఉన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభల ప్రధాన లక్ష్యం తెలుగు ప్రజల, తెలుగు అభిమానుల ప్రతినిధులను ఒక వేదికమీద సమావేశపర్చడం. జాతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక రంగాలలో తెలుగువారు చేయ వలసిన కృషినిగూర్చి చర్చించి, నిర్ణయించుకోవడానికి, తద్వారా

వివిధ చైతన్య స్రవంతులను ఏకోన్ముఖంచేసి మన సాంస్కృతిక సంబంధాలను దృఢతరం చేసుకోవడానికి ఈ మహాసభలు దోహదకారులు అవుతవి. అంతేకాక ఈ మహాసభలు ఆర్ద్రమైన భావసమైక్యతకు ప్రాతిపదికలై తెలుగు జాతిని సమైక్యం చేయగలవని, ఆ విధంగా జాతీయ అభ్యుదయానికి తోడ్పడగలవని విశ్వసిస్తున్నాను.

1975 ఏప్రిల్ 12 వ తేదీన తెలుగు ఉగాది రోజున ప్రారంభమై ఒక వారంరోజుల పాటు జరిగే ఈ మహాసభలలో వివిధ దేశాలనుంచీ, వివిధ రాష్ట్రాలనుంచీ, యునెస్కోవంటి అంతర్జాతీయ సంస్థలనుంచి విచ్చేసిన ప్రముఖులు ప్రతినిధులుగానో, పరిశీలకులుగానో పాల్గొంటారు. ఈ మహాసభల సమయంలో చర్చాగోష్ఠులు, ప్రదర్శనలు, ప్రచురణలు మొదలైన కార్యక్రమాలు జరుగుతాయి. దేశ విదేశాలలోని తెలుగువారి సంస్కృతి, తెలుగు భాషా సాహిత్యాల, కళల అభివృద్ధి, వైజ్ఞానిక సాంకేతిక ప్రగతి మొదలైన విషయాలపై చర్చా గోష్ఠులు జరుగుతవి. తెలుగువారి సాంస్కృతిక వైభవాన్ని వివిధ కోణాలనుంచి ప్రస్ఫుటంచేసే ఒక ప్రదర్శన ఏర్పాటు అవుతున్నది. తెలుగువారి సమగ్ర స్వరూపాన్ని సందర్శించడానికి వీలైన సంగ్రహాలయాన్ని 'మ్యూజియంను' స్థాపించడానికి ఈ ప్రదర్శన బీజభూతమవుతుంది. తెలుగువారి సంస్కృతి నిరూపించే సాంస్కృతిక కార్యక్రమాలు వారం రోజులపాటు సాగుతవి. తెలుగు ప్రజల సంస్కృతీ సంప్రదాయాలను విశదంచేసే ప్రత్యేక సంచికలు తెలుగు, ఇంగ్లీషు, హిందీ, ఉర్దు భాషలలో విడుదల అవుతాయి. ఈ కార్యక్రమాలలో భాగమే ఈ గ్రంథ ప్రచురణ

తెలుగు ప్రజలు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు మొదలైన వివిధ రంగాలలో సాధించిన ఘనవిజయాలనూ విశదంచేసే గ్రంథాలు అనేకం ఈ మహాసభల సమయంలో విడుదల అవుతాయి.

ఈ గ్రంథాలను రచించి, సకాలంలో మాకు అందించిన రచయిత లందరకూ నా కృతజ్ఞతలు. ఈ గ్రంథాలను ప్రచురించే భారం వహించడానికి ముందుకువచ్చిన అకాడమీల అధినేతలను అభినందిస్తున్నాను. తెలుగు వారి విశిష్టతలను విశదంచేసే ఈ గ్రంథాలు సహృదయు లందరి ఆదరణ పొందగలవని విశ్వసిస్తున్నాను అయితే, ఇంత మాత్రం చేతనే ప్రపంచ తెలుగు మహాసభల ఆశయాలు సఫలం కాగలవని నేను అనుకోవడంలేదు. చేయవలసినది ఇంకా ఎంతో ఉంది. ఈ మహాసభల సందర్భంగా నెలకొల్పబడనున్న 'అంతర్జాతీయ తెలుగు విజ్ఞాన సంస్థ' మహాసభల ఆశయ సాధనకు పూనుకొనడమే కాక జాతీయ, అంతర్జాతీయ సాంస్కృతిక సంబంధాలను దృఢతరం చేయగలదని నమ్ముతున్నాను.

జలగం వెంగళరావు
అధ్యక్షులు,
ప్రపంచ తెలుగు మహాసభలు

అంకితము

చిరంజీవి

"బుల్లితమ్ముడు"

మేజర్ టీ. కె. మూర్తి కి.........

పరశురాము వంశంలో
ప్రభవించిన పడవాలా!
వీరవరుల గాథలక
హారమాల కూర్చినాను
పరిమళాల పేర్చినాను
కైసేతును నిను 'బుల్లీ'!
నా బ్రతుకున వెలిపిరిసిన
నెరపున్నమి జాబిల్లీ!
చీకట్లో చిక్కిన ఈ
చిన్నన్నకు దారిచూపి
విద్దెల వెలుగుల బంగరు
గద్దెల నెక్కించినావు,
మాదు బుల్లితమ్మయ్యా
నా కన్నను చిన్నవాడ
నా కన్నుల వెలుగురేడ
పంచవర్ష పరిశోధన
లితాంశమ్మిదిగో నీకు!

*　　*

జానపద సాహిత్యము - వీరగాథలు

జానపద విజ్ఞానము (Folklore)

నేడు ప్రపంచమున అనేక విశ్వవిద్యాలయములందు 'జానపద విజ్ఞానము' (Folklore) అను విషయమును గూర్చిన పరిశోధనలు విరివిగా కొనసాగుచున్నవి. ఇదియొక ప్రత్యేక శాస్త్రముగా అభివృద్ధిచెందుచు, పండితుల మన్ననలను పొందుచున్నది. అంతేకాదు, ఇది అత్యంతావశ్యకమైన ఒక అధ్యయన విషయముగా కూడ గౌరవమును సముపార్జించుకొనుచున్నది.

ఒక దేశముయొక్క నాగరకతలో జానపద విజ్ఞానము కీలక స్థానమును ఆక్రమించుకొనియుండును. అది కోటానుకోట్ల ప్రజల నమ్మకములను, అభిప్రాయములను, దృక్పథములను, నైతిక విలువలను ప్రతిబింబించుచుండును. ఒక దేశమును, దాని ప్రజలను, వారి సంస్కృతిని సంపూర్ణముగా అర్థము చేసికొనుటకు జానపద విజ్ఞానాధ్యయనమే మనకు శరణ్యము.

'Folklore' అనునది ఒకే శబ్దము కాదు, అది 'Folk' మరియు 'Lore' అను రెండు శబ్దముల కలయికచే నేర్పడిన సమాసము.[1] ఈ

1 అందువలననే దీనిని మొదటి రోజులలో 'Folk-Lore' అని విడదీసి వ్రాయుచుండెడివారు కాని యిప్పుడు 'Folklore' అని ఒక్కపదముగా వ్రాయుట పరిపాటియైనది.

సమాసమును మొట్టమొదట W. J. Thoms అను పరిశోధకుడు క్రీ॥ శ॥ 1846లో సూచించినాడు. అతని దృష్టిలో 'Folk' అనగా- 'నిరక్షర కుక్షులైన రైతులు' (unlettered peasantry) 'Lore' అనగా 'పాండిత్యము' లేక 'విజ్ఞానము' (learning or knowledge). కావున 'Folklore' అనగా 'అక్షరజ్ఞానము లేని పల్లె ప్రజల సాంప్రదాయక విజ్ఞానము'—అదియే జానపద విజ్ఞానము.[2] ఈ జానపద విజ్ఞానము పల్లెపట్టులందేకాదు, పట్టణములలో సహితము ఒక గుంపుగా కూడి పనిచేయు ప్రజల మధ్యకూడ పరిశీలింపవచ్చునని ఆధునిక జానపద విజ్ఞానవేత్తల (folklorists) అభిప్రాయము. మనము పరిశీలింపవలసినది జానపదునికాదు, జానపద మనస్తత్వమును. అది విద్యావంతులలో కూడ నుండవచ్చునని ఆధునికవేత్తల నమ్మకము.

జానపద జీవితము folk-life) నకు సంబంధించిన సమస్త విషయములును జానపద విజ్ఞాన పరిధిలోనికివచ్చి చేరును, "Folklore means folk learning, comprehends all knowleoge that is transmitted by word of mouth and all craft and techniques that are learned by imitation or example, as well as the products of these crafts.[3] దీనినే వేరొక రీతిగా చెప్పవలెనన్నచో: 'సంస్కృతికి సంబంధించిన ఏయే విషయ

---

2 కన్నడములో ప్రముఖ జానపద శాస్త్రవేత్తయైన ప్రా॥ H M నాయక్‌గారు 'Folklore'ను 'జానపదము' అని భాషాంతరీకరణము చేసిరి. జనపదమునకు సంబంధించిన సమస్త విషయములును ఇందు గతార్థములగునని వారి అభిప్రాయము కన్నడిగులు "జనపద" అను పది విశేషణముగా వాడుచున్నారు. (ఉదా॥ 'జనపద గీతము) 'జనపద కథ', 'జనపద కళ' ఇత్యాది)

3 William Bascom, International Encyclopedia of Social Sciences, Vol 5, P 496.

ములు భిన్నవిభిన్న రూపములలో, మౌఖిక ప్రసరణమున కాని లేదా ఆచారపూర్వకమైన ఉదాహరణముగాకాని, ఏ గుంపునకు చెందిన వ్యక్తుల మధ్యనైనను సాంప్రదాయికముగా ప్రచారమగుచుండునో, ఆ విషయములన్నియు జానపద విజ్ఞానము'[4] అని నిర్వచింపవచ్చును. దీనిని బట్టి ఈ జానపద విజ్ఞానమునకు అయిదు ముఖ్య లక్షణములుండునని తెలియుచున్నది. (1) సాంప్రదాయిక ప్రచారమును పొందుట, (2) భిన్నభిన్న పాఠాంతరములు కలిగియుండుట, (3) శాబ్దిక కళలందు (verbal arts) మౌఖిక ప్రసారమున వ్యాపించుట; (4) శాబ్దికేతర కళలందు (non-verbal arts) ఆచార పూర్వకమగు ఉదాహరణముగా వ్యాపించుట (5) సమాజములో ఏ వర్గమునకు చెందిన వ్యక్తుల మధ్యనైనను కనబడుట.

జానపద సాహిత్యం (Folk Literature) :

'Folk lore' శబ్దము ఇటీవలి వరకు ఒక్క జానపదుల ఆచార వ్యవహారములకు మాత్రమే పరిమితమై యుండెడిది. కాని నేడు దాని అర్థము అతి విస్తృతమై జానపదులకు సంబంధించిన ప్రతివిషయమును సమీకరించుకొని జానపద సాహిత్యమును కూడ కలుపుకొని ఒక మహో

---

4 (By folklore it is meant) "those materials in culture that circulate traditionally among members of any group, in different versions whether in the oral form or by means of customary example"

—Jan Harold Brunvand,
The study of American Folklore.

సాగరమైనది.[5] జానపదుల కళలు, చేతిపనులు, పనిముట్లు, దుస్తులు, ఆచార వ్యవహారములు, మూఢవిశ్వాసములు, మంత్ర తంత్రములు, చిలుక జోస్యము నాటువైద్యము, వంటవార్పులు, సంగీతము, పండుగలు — పబ్బములు, వేషభాషలు, హావభావములు, యాసమాటలు — వీని అన్నిటితోపాటు 'జానపద సాహిత్యము' (folk-literature) అని పిలువబడుచున్న నిరక్షరాస్యులైన పల్లెప్రజల శాబ్దిక వ్యక్తీకరణము కూడ జానపద విజ్ఞానమునకే చేరును. ఈ జానపద సాహిత్యమును 'శాబ్దిక కళ' (verahal art) అని పిలుచుట ఎక్కువ సమంజసము కాగలదు. ఇందు జానపద కథలు లేక కట్టు కథలు (folktales) ఐతిహ్యము (legends), పుక్కిటి పురాణములు (myths) జానపద గేయములు (folk-songs) జానపద గేయకథలు లేదా వీర గాథలు

---

5. "Folk lore includes folk art, folk crafts, folk tools, folk costume, folk custom, folk belief, folk medicine, folk recips, folk music, folk dance, folk games folk gastures, and folk speech as well as those verbal forms of expression which have been called folk literature, but which are better described as verbal art. Verbal art, which includes such forms as folk tales, legends, myths, proverbs riddles and poetry, has been the primary concern of folklorists from both the humanities and social sciences since the beginings of folk lore as a field of study"

—William Bescom, International encyclopedia of social sciences, Vol. 5, pp. 496–97.

(ballads), పొడుపు కథలు (riddles), సామెతలు (proverbs) అను వివిధ శాఖలు గలవు. జానపద విజ్ఞానములో ఈ సాహిత్య విభాగము అత్యంత ప్రధానమైనదిగా భావింపబడుచు, మొదటి నుండియు జానపద విజ్ఞాన వేత్తల దృష్టిని ఇది మిక్కిలిగ ఆకట్టుకొన్నది. ఆ వేత్తలు సాహిత్యమునకు సంబంధించిన వారైనను, సామాజిక శాస్త్రములకు సంబంధించిన వారైనను ఈ విభాగమునే ఎక్కువగా విశ్లేషించుచు వచ్చిరి.

ఇటీవలి కాలమున కొందరు విమర్శకులు జానపదులు తమ నిత్య జీవితములో ఉపయోగించెడి వస్తుపరికరముల (folk accessories) ను కూడ జానపద విజ్ఞానములో చేర్చవలసిన ఒక ముఖ్యాంశముగా పరిగణించుచున్నారు.[6] దీనినే వారు జానపదుల భౌతిక సంస్కృతి లేదా వస్తుసంస్కృతి (material culture) అనుచున్నారు. దీనిని పూర్వ విమర్శకులు విస్మరించి యున్నారు.

---

6. Folklore (is the) generic name used to denote those traditional beliefs, superstitions, manners, customs and observances of ordinary people which have persisted from earlier into later periods..., in some cases down to the modern times: folk tales, traditional ballads, folk songs and proverbs also come under this heading and, by a recent extension of meaning, certain aspect of material culture originally excluded by definition."

—Encyclopeadia Britannica, Vol - 9, p. 518.

చదువు సంధ్యలు లేని వెనుకబడిన సమాజములోను, లిపిలేని సమాజములోను జానపద విజ్ఞానము ఆ సమాజముల సంస్కృతితో అభిన్నమైనదిగా నుండును. కాని అక్షరాస్య పారిశ్రామిక సమాజములలో జానపద విజ్ఞానము ఆ సమాజ సంస్కృతిలో ఒక భాగము మాత్రమే. సామూహికముగ సృష్టింప బడిన వస్తువులు, పుస్తకముల మూలమునగాని లేదా నియమిత విద్యాభ్యాసము వలనగాని పొందిన విజ్ఞాన సమాజ సంస్కృతిలో ఒక భాగమనుట సత్యమే. కాని అవి జానపద విజ్ఞానము మాత్రము కానేరవు.[7] మానవ శాస్త్రజ్ఞులు (anthropologists) ను, వాఙ్మయ పరిశోధకులు (humanists) ను జానపద విజ్ఞానము ను వేరు వేరుగా నిర్వచించి యుండిరి. (మానవ శాస్త్రజ్ఞుల దృష్టిలో జానపద విజ్ఞానము జానపద సంస్కృతిలో ఒక భాగము మాత్రమే గ్రంథస్థము కాకుండ మౌఖిక సంప్రదాయమున వ్యాపించు జానపద సాహిత్యము మాత్రమే జానపద విజ్ఞానము. జాన

---

7 "Objects which are mass produced and knowledge which is acquired through books or formal education are a part of culture, which includes total body of learning, but they are not folk lore In non-literate societies folk lore is virtually identical with culture, but in literate industrialized societies it is only a fragment of culture. Anthropologists and humanists have defined folk lore differently, but their definition are in fundamental agreement in excluding all learning that is transmitted by writing"

— William Bascom,
International Encyclopedia of Social Sciences;
Vol 5, pp 496 - 497.

పదుల నమ్మకములు, ఆచారవ్యవహారములు వేడుకలు, వినోదములు మొదలగునవి జానపద సంస్కృతికి చేరునుకాని, జానపద విజ్ఞానము నకు చేరవు. వాఙ్మయ పరిశోధకుల మతమున జానపద విజ్ఞానమను నది జానపద సంస్కృతితో అభిన్నమైనది). అయినను వ్రాతమూలక ముగ సంపాదించిన విజ్ఞానము మాత్రము జానపద విజ్ఞానము కానేర దని ఈ రెండు మతములవారును అంగీకరించి యుండిరి.

పైన తెల్పిన విషయముల నన్నింటిని పరిశీలింపగా జానపద విజ్ఞానములో ఐదు ప్రధాన భాగములున్నవని తేలుచున్నది :

(1) జానపద సాహిత్యమూ లేక 'శాబ్దిక కళలు' (Folk-literature or verbal arts).

(2) జానపద భాష (Folk language).

(3) జానపద కళలు లేక 'శాబ్దికేతర కళలు' (Folk arts-or 'Non verbal arts).

(4) జానపద శాస్త్రములు (Folk sciences).

(5) వస్తు సంస్కృతి లేదా జానపద పరికరములు (material-culture or Folk accessories).

కథలు (tales), గేయములు (songs) గేయకథలు (ballads) అనునవి జానపద సాహిత్యమునకు చేరును అవి శాబ్దిక కళలు.

వ్యక్తుల పేర్లు, గ్రామముల పేర్లు, మాండలిక భాషలు, జానపద రూపనిష్పత్తి (Folk etymology). నుడికారము, సామెతలు, పొడుపు కథలు, తిట్లు, ఒట్లు మొదలగునవి జానపద భాషకు సంబంధించినవి

జానపదుల సంగీతము, నృత్యము, నాటకము చిత్రకళ, శిల్ప కళ, వాస్తుకళ, వరికుప్పలు, గడ్డిమేటులు వేయుట, చేతిపనులు, పచ్చబొట్లు పొడుచుట, సింగారము మొదలగునవి శాబ్దికేతర కళలు.

జానపదుల మూఢ విశ్వాసములు, ఆచార వ్యవహారము-నాటు వైద్యము, వంటకములు మొదలగునవి శాస్త్రవిభాగమునకు చెందును.

జానపదుల నిత్యజీవితమున ఉపయోగించెడి పరికరములు, చెంబులు, గిన్నెలు, మంచములు కంచములు. నగలు, దుస్తులు, సింగారము చేసికొనుటకు ఉపయోగించెడి వస్తువులు పదార్థములు మొదలగునవి వారి వస్తు సంస్కృతి అగును.

జానపద సాహిత్యమును లేదా శాబ్దిక కళలను మొదట రెండుగా విభజింపవచ్చును : గద్యాఖ్యానము (prose narrative), కవిత్వము (poetry) ఈ కవిత్వమును శుద్ధగీతములు (pure songs) కథన గీతములు (narrative songs) అని మరల రెండుగా విడదీయ వచ్చును. ఇందలి శుద్ధగీతములనే మనము పల్లె పాటలు లేదా జానపద గేయములు (folk songs) అని పిలుచుచున్నాము. కథన గీతము లను 'వీరగాథలు' (Ballads) అనవచ్చును. పొడుపు కథలు, సామె తలు అనునవి నిజమునకు జానపద భాషకు సంబంధించినవేయైనను, వానిలో హృదయావర్జకమగు రమ్యత ప్రధానముగానున్నది. కావున వానిని కూడ సాహిత్య భాగమున చేర్చుకొని అభ్యసించుట పరిపాటి యైనది. ఇట్లు చేసినచో జానపద సాహిత్యమున అయిదు ముఖ్య వర్గ ములు బయలుపడును, గద్యాఖ్యానము, జానపద గేయములు, వీర గాథలు, పొడుపు కథలు, సామెతలు ఈ వర్గములందు కూడ మరల అంతర్భాగములను చూపవచ్చును ఉదాహరణమునకు గద్యాఖ్యాన ములో మూడు అంతశ్శాఖలున్నవి, పుక్కిటి పురాణములు (myths) ఐతిహ్యములు (legends), జానపద కథలు (folk tales) ఈ జాన

పద కథలనే 'జనప్రియ కథలు' (popular tales) అనియు 'కిన్నెర కథలు' (fairy tales), 'కట్టుకథలు' (marchen) అనియు పిలుచుట కలదు. జానపద గేయములలో వలపు పాటలు (Love songs), కన్నీటి పాటలు planctus), పిల్లల పాటలు వేడుక పాటలు, స్త్రీల పాటలు, శ్రామికుల పాటలు, హాస్యపు పాటలు, తత్వములు మొదలగు అంతర్భాగములను గుర్తింపవచ్చును. వీరగాథలను 'లఘువీర గాథలు' ballad lings 'వీరగాథలు' (ballads) 'వీరగాథా చక్రములు' (ballad-cycles) అని మూడుగా విడదీసి చూపవచ్చును. ఈ వీరగాథలలోను, జానపద కథాదులలోను ఉండెడి ఆఖ్యానాంశములను నేడు (Tale-type Index, Motif-Index) అను అంతర్జాతీయ ప్రసిద్ధిని పొందిన గ్రంథముల నాధారముగా చేసికొని విశ్లేషించి చూపుచున్నారు. (ఇట్టి విశ్లేషణాత్మక విమర్శ తెలుగులో కూడ ప్రారంభము కావలసిన అవసరమెంతేని కలదు).

పొడుపు కథలలో పోలికలు చెప్పబడును కావున ఆ పోలికలను ఆధారముగా చేసికొని వానిని అయిదు రకములుగా వర్గీకరింపవచ్చును : (1) మనుష్యుడో లేక జంతువో స్పష్టముగా తెలియని ప్రాణితో పోలిక చెప్పబడిన పొడుపు కథలు; (2) జంతువులతో పోలిక చెప్పబడిన పొడుపు కథలు, (3) మనుష్యునితో పోలిక చెప్పబడిన పొడుపు కథలు; (4) చెట్టుతో పోలిక చెప్పబడిన పొడుపు కథలు; (5) వస్తువుతో పోలిక చెప్పబడిన పొడుపు కథలు.

సామెతల వర్గీకరణమున మూడు రీతులు అనుసరింపబడుచున్నవి : (1) సామెతలోని మొట్టమొదటి మాటను ఆధారముగా చేసికొని అకారాదిగా సమకూర్చుట, (2) సామెతలోని అతిముఖ్యమైన పదమును తీసికొని అకారాదిగా కూర్చుట, (3) సామెతలోని విషయమును ఆధారముగా చేసికొని వర్గీకరించుట. ఈ మూడు రకముల

వర్గీకరణములలోను మూడవది ప్రశస్తమైనది. ఏలన, దానిలో భావ సాదృశ్యముగల సామెతలన్నియు ఒకచోట చేరుట కవకాశమున్నది. ఈ పద్ధతిలో మొదట విశాల విభాగమును సూచించి, పిమ్మట దానిలో ఉప విభాగములను, అందు వివిధ సామెతల స్థానములను చక్కగా నిరూపింపవచ్చును.

ఇట్లు జానపద విజ్ఞానమున జానపద సాహిత్యము ఒక ప్రధాన విభాగమనియు, అందుగల ఐదు శాఖలలో వీరగాథలు ఒకటి అనియు నిరూపింపవచ్చును.

ఇప్పుడు తెలుగులోని వీరగాథలను గూర్చి దిఙ్మాత్రముగా తెలిసికొందము :

పట్టిక – 1.

జానపద విజ్ఞానము (Folk lore)



వీరగాథలు (Ballads)

ప్రపంచమున వీరులులేని దేశములేదు, వీరగాథలు (Ballads) లేని సాహిత్యమును లేదు. డెన్మార్క్ దేశమందును, 'ఫెరో'ద్వీపము లందును కవిత్వమంతయు వీరగాథలతోనే నిండిపోయినది. పోర్చుగీసు సాహిత్యమున వీరగాథలుతప్ప వేరొక ప్రక్రియ కానరాదు. 'సిసిలీ' ద్వీపమున ఏడువేల వీరగాథలున్నవని పరిశోధకుల నిర్ణయము. స్పెయిన్ స్కాట్లండ్ దేశముల వీరగాథాసంపద ప్రత్యేకముగా నెన్నదగినది. మన భారతదేశమున శూరకుల నిలయమగు రాజస్థానము వీరగాథల పురిటిగడ్డ! హిందీ సాహిత్య చరిత్ర వీరగాథా యుగముతోనే శ్రీకారము చుట్టుకొన్నది. మహారాష్ట్రము, పంజాబు, ఆంధ్రప్రదేశ ములు వీరగాథల కాటపట్టులు!

ఆంధ్ర సాహిత్యమున మనము గర్వింపదగినన్ని వీరగాథలు ఉన్నవి. ఇవి మన సాహిత్యమునగల 'మార్గ-దేశి' విభాగములలో దేశికి చెందినవి. దేశి సాహిత్యమందలి కవిత్వము నిబద్ధమనియు, అని బద్ధమనియు మరల రెండు విధములు. ఇందు వీరగాథలు 'అనిబద్ధదేశి'కి చెందును. దీనినే 'శుద్ధదేశి' అనియు పిలువవచ్చును. (ద్విపద కావ్య ములు, శతకములు, యక్షగానములు, హరికథలు, వీధి నాటకములు మొదలగునవి 'నిబద్ధదేశి'కి చెందును). సూక్ష్మ పరిశీలనముచే అనిబద్ధ దేశిలో 'పామరదేశి' (జానపదదేశి), 'జాతిదేశి' అని మరి రెండు శాఖ లను గుర్తింపవచ్చును. ఇందు వీరగాథలు పామరదేశికి చేరును. పల్లె

పట్టిక — 2.

తెలుగు దేశికవిత్వము

- అనిబద్ధదేశి (శుద్ధదేశి)
  - పామరదేశి జానపదదేశి
    - పల్లె పాటలు (జానపద గేయములు)
    - వీరగాథలు (జానపద గేయకథలు)
  - జాతిదేశి
    - స్త్రీల పాటలు
      - ముక్తకములు
      - కథలు
    - రామదాసు భజన కీర్తనలు బ్రహ్మంగారి తత్త్వములు మొ॥

తెలుగు దేశీకవిత్వము

- నిబద్ధదేశి
  - సాహిత్య ప్రధానములు
    - గేయము (ఉదా. అన్నమాచార్యుల కీర్తనలు, పెద్ద తిరుమలాచార్యుల వచనములు, సింహాగిరి నరహరి వచనములు, అధ్యాత్మ రామాయణము మొ॥)
    - పాఠ్యము (ఉదా. ద్విపద కావ్యములు, శతకములు, అష్టకములు, ఉదాహరణములు మొ॥)
  - సంగీతోద్దేశకములు (ఉదా. త్యాగరాజు కీర్తనలు)
  - అభినయోద్దేశకములు (ఉదా క్షేత్రయ్య పదములు, జావళీలు మొ॥)
  - ప్రదర్శనోద్దేశకములు (వీధినాటకములు, యక్షగానములు, హరికథలు మొ॥)

పాటలు లేక జానపద గేయములు (folk-songs) ఓవి జీవనశాఖ, స్త్రీల పాటలు, రామదాసు భజన కీర్తనలు, బ్రహ్మంగారి తత్త్వములు మొదలగునవి జాతిదేకి చేరును). [వివరములకై రెండవ పట్టీని చూడుడు].

ఈ వీరగాథలు మార్గకవిత్వములోని ఇతిహాస ప్రక్రియకు మూలకందములుగా భావింపబడుచున్నవి. (మహాభారతము 'జయము' అనెడి వీరగాథనుండి పరిణమించినదని విమర్శకుల అభిప్రాయము). జానపద విజ్ఞానము (folklore) నుండి జానపద భాషను, జానపద శాస్త్రము లను జానపద కళను వస్తు సంస్కృతి (material culture) ని తప్పించినచో జానపద సాహిత్యము (folk-literature) మిగులును. ఈ జానపద సాహిత్యమున కథలు (tales), గేయములు (songs), గేయకథలు (ballads) అను మూడు ప్రధాన ప్రక్రియలున్నవి. ఇందలి గేయకథా ప్రక్రియయే ఈ వ్యాసములోని వీరగాథలు !

వీరగాథా నిర్వచనము

'Ballad' శబ్దము 'battare' అను లాటిను శబ్దమునుండి పుట్టినది. దీనికి మొదట 'నృత్తగీతము' (dance song) అను అర్థమున్నను, నేడు ఆ యర్థము నశించి 'గేయరూపమున నున్నకథ' అను అర్థము వ్యాపించియున్నది. ballad అనునది బాహ్య స్వరూపమున lyric ను, ఆంతర స్వరూపమున epic ను పోలియుండునని పాశ్చాత్య విమర్శకులు నిర్ణయించిరి. ఇది గేయరూపముననున్న చిన్న ఇతిహాసము, లేదా కథాత్మకమగు పెద్దగేయము. Ballad శబ్దమునకు సరియైన తెలుగు శబ్దము 'వీరగాథ' 'జానపద గేయరూపమునసుండి, వీరరస ప్రధానమగు కథను చెప్పుచు, సంచార గాయక భిక్షువుల (minstrels) చే పాడబడు సరళ కథాగేయమే వీరగాథ' అని తెలుగున నిర్వచింప

వచ్చును. బొబ్బిలి కథ, దేశింగురాజు కథ, ముగ్గురు మరాఠీల కథ, సర్వాయిపాపడు కథ మొదలగునవి దీనికి చక్కని లక్ష్యములు

ఈ వీరగాథలు గాయక భిక్షువులచే రెండు మూడు రాత్రులు పాడదగిన పరిమాణములో నుండును. ఇట్టి వీరగాథలు కొన్ని ఒక ప్రముఖవీరుని చుట్టును అల్లబడి, ఆతని గూర్చియు, అతని బంధువులను గూర్చియు పెక్కు కథలను వర్ణించుచుండును. ఒక్కొక్కప్పుడు ఒక కులదైవమునకు ప్రాధాన్యమిచ్చి, ఆ దైవమును గొలిచిన రాజుల వృత్తాంతములను అనేక వీర గాథలలో ఒక వరుస క్రమమున చెప్ప ఇతిహాసమువలె చెప్పబడుచుండును. ఇట్టి వీరగాథల సమూహమును 'వీరగాథాచక్రము' (Ballad-cycle) అందురు. తెలుగులో పల్నాటి వీరకథలును, కాటమరాజు కథలును వీరగాథా చక్రములకు సరియైన ఉదాహరణములు. ఈ వీరగాథా చక్రములను గాథాకారులు (minstrels) నెలల తరబడి పాడుచుందురు. ఇవియే నిజమగు ఇతిహాసము (epics) లనియు రామాయణ మహాభారతాదులు కృత్రిమేతిహాసములనియు కొందరు అమెరికను విమర్శకుల మతము.

మరికొన్ని వీరగాథలు మిక్కిలి హ్రస్వములుగ నుండి, జానపదులచే పనిపాటులయందుగాని, గాయకభిక్షువులచే పగటి పూట బిచ్చ మెత్తుకొనునప్పుడుగాని పాడబడుచుండును. ఇవి ఒక గంట లోపుననే పూర్తియగును. వీనిలో కొన్ని కథాత్మకములుగను, మరి కొన్ని కేవల కథాసూచకములుగను ఉండును. ఇట్టివానిని 'వీరగాథానికలు' లేక 'లఘువీర గాథలు' (Balldlings) అందురు. తెనుగులో గుత్తాల గోపిరెడ్డి పాట, మానంది రెడ్డి పాట, బుద్దా వేంగళ రెడ్డి పాట, బండోళ్ళ కురుమన్న పాట మున్నగునవి లఘువీర గాథలకు చక్కని ఉదాహరణములు.

వీరగాథల ప్రాచీనత

గిరిగహ్వరవాసియగు ప్రాక్తన మానవుని లయాత్మక భాషణమునుండి కాని, నృత్తగీతమునుండి కాని కవిత్వము పుట్టియుండును. దీని ప్రాథమిక రూపము శుద్ధగేయము. దీనితో కథాకథనము కలిసి వీరగాథ యేర్పడి యుండును. ఈ గేయములు, కథాగేయములు పద్యకవిత్వము కన్న ప్రాచీనములనుటలో సందేహములేదు. గేయముల ఛందస్సులో పద్యముల ఛందస్సుకన్న నియమములు తక్కువగ నుండుటకూడ గేయముల ప్రాచీనతకు పోషకమగుచున్నవి. క్రీ. పూ. 5000 - 4000 సంవత్సరములకు చెందిన మన వేదములలో వీరగాథా బీజములున్నవి. ఈ వేదములు ప్రాచీనార్యుల జానపద విజ్ఞాన (Folk lore) మని విమర్శకుల తలంపు. ఇందలి ఉపాఖ్యానములు వీరగాథలే. వేదములలో వీరగాథలు 'గాథా', 'నారాశంసీ' అను పేర్లతో వ్యవహరింపబడినవి. త్రేతాయుగమున రచింపబడిన రామాయణము, క్రీ. పూ. 3100 ప్రాంతమున రచింపబడిన మహాభారతము — ఈ రెండును ప్రాచీన వీరగాథలనుండి 'ఐతిహాసిక క్రమము' (epic-process) న ఏర్పడి యుండును. నలుని కథ, హరిశ్చంద్రుని కథ ఈ రామాయణ మహాభారతముల కన్న ప్రాచీనములైనవి. ఇవి భారతదేశ మందంతటను వ్యాప్తినొందిన ఐతిహ్యములు (legends).

వీరశబ్ద ప్రాచీనతను బట్టి కూడ వీరగాథలు ప్రాచీనములని తలంపవచ్చు. వివిధ ప్రాకృతములలో వీరగాథ లుండియుండును. అపభ్రంశములోని 'రాసకములు' వీరగాథలు కావచ్చును. క్రీ. శ. మొదటి శతాబ్దము నాటి గుణాఢ్యుని 'బృహత్కథ' పిశాచములనబడు జానపదుల ముఖస్థ సాహిత్యము నుండి నిర్మింపబడి యుండును. ఈ పిశాచములు ఆదిమ జాతులని అనుమానింప వీలున్నది. కాళిదాసు కాలమున వత్సరాజగు ఉదయనుని సాహస గాథలు పల్లెలలో ప్రచారమందున్నవి. క్రీ. పూ. రెండవ శతాబ్దము నుండియు రాజస్థానులో వీరగాథలున్న

వని తలంపవచ్చును. గ్రీకు, లాటిను, ఆంగ్లో శాక్సను, జర్మను, హీబ్రూ, చైనీస్ మున్నగు ప్రాచీన విదేశ సాహిత్యములందు గూడ వీరగాథ లున్నవనుటకు సాక్ష్యములున్నవి. భారతదేశమున తమిళము, కన్నడము, పంజాబీ, అస్సామి భాషలలో ప్రాచీన వీరగాథ లున్నవని తెలియుచున్నది. సంగీత నాట్యశాస్త్ర గ్రంథములలోని దేశి రాగములందు, గేయములందు ప్రసక్తిని బట్టి కూడ వీరగాథల ప్రాచీనత తెలియనగును. తెలుగులో ప్రాఙ్నన్నయ యుగమున గేయములు, వీరగాథలు కలవనుటకు ప్రబలమగు తార్కాణము లున్నవి.

వీరగాథల ఉత్పత్తి కర్తృత్వములు

వీరగాథల ఉత్పత్తి కర్తృత్వములు వివాదగ్రస్తమైనవి. పాశ్చాత్య విమర్శకులలో కొందరు, వీరగాథలు అతి ప్రాచీనకాలమున జానపద సంఘములచే నృత్యమునందు ఆశువుగా సృజింపబడినవని సిద్ధాంతము చేసినారు. మరి కొందరు ఈ సిద్ధాంతమును ఖండించి, వీరగాథలు మధ్యయుగములలో గాథాకారులచేతను, ప్రత్యేక కవుల చేతను రచింప బడినవనియు, వీనికి మూలము ప్రాచీన శిష్టసాహిత్యమనియు వాదించుచున్నారు.

ప్రాక్తన మానవుని నృత్తగీతమున భావాత్మకమగు చిన్న పాట పుట్టునుగాని, కథాకథనముతో గూడిన పెద్ద పాట పుట్టుట స్వభావ విరుద్ధము. కావున వీరగాథ జానపద గేయముకన్న ప్రాచీనమైనది కాజాలదు. ఇతిహాసములకు మూలము వీరగాథలు కావచ్చును. అయినను, క్రీ. శ. పంద్రెండవ శతాబ్దముకన్న ప్రాచీనమైన వీరగాథలు ప్రపంచమున ఏ దేశమందును నేడు లభించుటలేదు.

అన్ని వీరగాథలును ఒకే విధముగా పుట్టవు. తెలుగులో కొన్ని వీరగాథలు శ్రీనాథాది ప్రత్యేక కవులచే రచింపబడినవి. మరి కొన్ని

వీరగాథలు సంఘముల ఉద్రేకపూరితముగా పుట్టినవి. వీరగాథలంటే కేవలము విషయములలో ఏ విధముగా పుట్టినను, నిజమైన వీరగాథగా రూపము ఏర్పడుటకు అవి కొంత కాలము ప్రజలలో మౌఖిక సంప్రదాయము (oral tradition) న పడి తిరవలెను.

నాగరకత వీరగాథోత్పత్తికి పరమశత్రువు. ఆంధ్ర దేశమున నాగరకములైన మాగాణి ప్రాంతములకన్న, అనాగరకములైన మెట్ట ప్రాంతములలో వీరగాథ లధికముగా పుట్టుచున్నవి. దేశ నైసర్గిక స్వరూపము, జాతి మనస్తత్వము, కులస్వభావము మున్నగునవి వీర గాథోత్పత్తిలో కీలకస్థానమును వహించును.

విదేశ భాషలు - వీరగాథలు

ప్రపంచమున డెన్మార్కు, ఫేరోద్వీపములు (Fearoe islands) స్కాట్లండు, పోర్చుగల్, సిసిలీ ద్వీపము, స్పెయిన్ దేశములలో వీర గాథ లత్యధికముగా నున్నవి. డెన్మార్కు దేశమందును, తత్సంబంధ మగు ఫేరో ద్వీపములందును కవిత్వమంతయు వీరగాథలతోనే నిండి పోయినది ఒక్క డెన్మార్కునకే కాక తక్కిన స్కాండినేవియా దేశ ముల (నార్వే, స్వీడన్, ఐస్‌లాండ్ దేశముల) కన్నింటికిని వీరగాథలు గర్వకారణమగు సాహిత్యముగా పరిణమించి రాసిల్లుచున్నవి. స్పెయిన్ సాంప్రదాయిక వీరగాథలు (traditional ballads) వీనిని తలదన్ను నవిగా నున్నవి. పోర్చుగీసు సాహిత్యమున వీరగాథలు తప్ప వేరొక ప్రక్రియ కానరాదు ఇటలీ దేశ విభాగమగు సిసిలీ (Sicily) ద్వీప మున ఏడు వేల వీరగాథలున్నవని 'పిత్రే' (Pitre) వంటి పరిశోధ కులు నిర్ణయించినారు. ప్రపంచమున కొద్దియో గొప్పయో వీరగా థలు లేని దేశము లేదని చెప్పవచ్చును.

భారతభాషలు - వీరగాధలు

భారత దేశమున రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబు రాష్ట్రములలో వీరగాధలు కొల్లలుగా నున్నవి. వీరగాధా సంపదలో డెన్మార్కు, స్పెయిన్ దేశములతో పోల్చదగినది రాజస్థాన్. హిందీ సాహిత్య చరిత్రమునకు వీరగాధల కొక ప్రత్యేక యుగమును సంతరింప జేసినది రాజస్థాని మాండలికమే. వీరగాధను రాజస్థాన్‌లో 'రాసో' అనియు, 'చారణగీత్' అనియు పిలుతురు. 'పృధ్వీరాజరాసో' ప్రాచీనమును ప్రశస్తమును అగు వీరగాధ. మహారాష్ట్రమున శివాజీని గురించి ఎన్నియో వీరగాధలున్నవి. మహారాష్ట్రులు వీరగాధను 'పవాడే' అందురు. పంజాబీలు వీరగాధను 'వార్' అందురు. 'నాదిర్ షాహీ వార్' పంజాబీలో మిక్కిలి ప్రసిద్ధి కెక్కిన వీరగాధ. కన్నడమున వీరగాధను 'లావణి' అనుచున్నారు. ఇందు కుమార రాముని కథ, కిత్తూరు చెన్నమ్మరాణి కథ, కరిబంటన కథ, కెరెగె హార, గోవినహాడు మొదలగునవి ప్రసిద్ధ లావణులు. భారత దేశమున ఇతర భాషలందును వీరగాధలు పుష్కలముగా గలవు.

తెలుగులో వీరగాధలు

భరతఖండమున వీరగాధాసంపదలో రాజస్థాన్‌తో తులదూగ గల రాష్ట్రము మన ఆంధ్రదేశము. పౌరాణికములు, చారిత్రకములు, సాంఘికములు మున్నగు విభాగముల క్రిందికి వచ్చు వీరగాధలు తెలుగులో కోకొల్లలుగా నున్నవి. సంఖ్యాబలముననేగాక, ప్రాశస్త్య ప్రాచీనతలలో గూడ నివి వన్నె కెక్కినవి. పల్నాటి వీరగాథలు, కాటమ రాజు కథలు క్రీ. శ. 12, 13 శతాబ్దముల నాటికే తెనుగు గడ్డపై మారుమ్రోగు చుండినవి. మన బొబ్బిలి కథ ప్రపంచమున వ్రేళ్ళపై లెక్కింపదగిన అత్యుత్తమ వీరగాథలలో నొకటి. ప్రాక్ప్రతీచీ విమర్శకులు చెప్పిన వీరగాధాలక్షణము లన్నింటిని పుణికి పుచ్చు

గాంచిన పరమ ప్రశస్తి వీరగాధ మన బొబ్బిలి యుద్ధ కథ! తెలుగు సాహిత్యమున వీరగాథ లెక్కువగా నుండుటయే కాక, వీరగాథా చక్రములు (Ballad cycles) ను ఎక్కువగా నుండుట మరియొక విశేషము! ఇతర భారత భాషలలో నిట్టి సుదీర్ఘ చారిత్రక వీరగాథా చక్రములు కానరావు. పౌరాణికములలో పరశురాముని కథా చక్రము, అస్పష్టచారిత్రకములలో అంకమ్మ కథా చక్రము, చారిత్రకములలో పల్నాటి వీరకథా చక్రము, కాటమరాజు కథాచక్రము మిక్కిలి ప్రసిద్ధి కెక్కినవి. బొబ్బిలి కథ, దేసింగు రాజు కథ, బాల నాగమ్మకథ, కాంభోజ రాజుకథ, ముగ్గురు మరాటీల కథ, లకుమమ్మ కథ, కామమ్మ కథ, సన్యాసమ్మ కథ, చిన్నమ్మ కథ, పెరుంతమ్మ కథ, ఎరుకల నాంచారి కథ, పసల బాలుడు కథ, సర్వాయి పాపడు కథ, చిన్నపరెడ్డి కథ, సదాశివరెడ్డి కథ, కమ్మనాయుడు రాజు కథ, బాలలమ్మ కథ, బళ్ళారి కొండ్రాముని కథ, బంగారు తిమ్మరాజు కథ, కోమటి రాముడి కథ, గొంపాటి కథ — మున్నగునవి తెలుగు నేలపై తరతరముల నుండి పాతుకొని పోయిన వీరగాథలు! తెలుగు గాలిలో చిరకాలము గా మారుమ్రోగు చున్న వీరగాథలు! తెలుగు రక్తములో జీర్ణించిపోయిన వీరగాధలు!!

ప్రాచీన కవులలో నన్నెచోడుడు, పాల్కురికి సోమనాథుడు, క్రీడాభి రామకర్త, పాలవేకరి కదిరీపతి (శుకసప్తతి). అయ్యలరాజు నారాయణామాత్యుడు (హంసవింశతి) మున్నగు వారు జానపద సాహిత్య ప్రసక్తి నెక్కువగా దెచ్చినారు. ఆంధ్ర వాగ్గేయ కారుల రచనలు కొన్ని జానపద కవితాను కరణములు తెలుగు దేశిరాగముల ప్రసక్తియు, గేయముల ప్రసక్తియు కొన్ని సంగీత లక్షణ గ్రంథములలో సహితము గలదు. ఊహను బట్టి పరిశీలించినచో తెలుగు భాష సుస్థిరరూపమును దాల్చినప్పటి నుండియు, అనగా క్రీ శ 6, 7 శతాబ్దముల నుండియు వీరగాథ లుండియుండవలెను. ప్రాచీన కవుల

ప్రసక్తిని బట్టి పరిశీలించినచో కన్నయము పూర్వము నుండియు వీర గాథలు కలవని తెలియుచున్నవి. ఉపలబ్ధములను బట్టియు, చారిత్రక సంఘటనలను బట్టియు పరిశీలించినచో తెలుగులో 'పల్నాటి వీరచరిత్ర' యను వీరగాథా చక్రము ప్రాచీనమైనదిగా కన్పట్టుచున్నది ఇందలి యితివృత్తము క్రీ. శ. పన్నెండవ శతాబ్ది చతుర్థపాదమున (క్రీ. శ. 1178 - 1182 మధ్యకాలమున) జరిగిన చారిత్రక సంఘటనలు. ఉత్తర హిందూదేశమున క్రీ. శ. 12 వ శతాబ్దమునాటి 'పృథ్వీరాజ రాసో' అను రాజస్థానీ వీరగాథను, క్రీ. శ. 13 వ శతాబ్దమునాటి 'తుగ్లక్ షా ఖుష్రోస్ ఖాన్ వార్' అను పంజాబీ వీరగాథను తప్పించినచో, మిగిలిన వన్నియును పదునేడవ శతాబ్దమునకు తరువాతివే. క్రీ. శ. 12 వ శతాబ్దమున 'సిరియాళుని కథ', 13 వ శతాబ్ది ఉత్తరార్ధమున పల్నాటి వీరకథలు, పరశురాముని కథలు విరివిగా పాడబడుచుండినట్లు ప్రబల సాక్ష్యము లున్నవి.

వీరగాథా లక్షణములు

డా॥ బి. రామరాజుగారు జానపద గేయ (Folk - song), పరముగా చెప్పిన పది లక్షణములలోను 'మౌఖిక ప్రచారము, సహజ శైలి, పాడుటకు వీలుగా నుండుట, పునరావృత్తి, జనసామాన్య పరిచిత వస్తువును కలిగియుండుట, ఆశురచనలు' - అను ఆరు లక్షణములు వీరగాథలకుగూడ వర్తించుచున్నవి. 'బ్లిస్ పెర్రీ' (Bliss perry) అను పాశ్చాత్య విమర్శకుడు వీరగాథల నిస్సందేహ లక్షణములను విడమర్చి చెప్పినాడు. మొత్తముపై వీరగాథలకు అతిప్రధానములైన పదిలక్షణము లుండునని నిశ్చయింపవచ్చును : వీరగాథ గేయ స్వరూపమున నుండును — ఇది ప్రథమ లక్షణము. సరళచ్ఛందము, పునరావృత్తి (refrain), గానయోగ్యత — అనునవి ఇందలి ఉపలక్షణములు. వీరగాథ కథాఖ్యానాత్మకముగా నుండును — ఇది ద్వితీయ లక్షణము. నియమిత పరిమాణము, యథార్థ సంఘటనా జన్యత్వము, దేశీయేతి

వృత్తము, నాయకాభేదత, వీరరస ప్రాధాన్యము, కథాసారళ్యము, హఠాత్ప్రారంభత్వము, సంభాషణానహితత్వము, వచన రాహిత్యము, విషాదాంతత, అభివర్ధిత పునరుక్తి (incremental repitition) అను వనుకొకండును ద్వితీయ లక్షణములోని ఉపలక్షణములు. గాయక విస్తృల అనుకవరసుర జనించుట వీరగాథ యొక్క తృతీయ లక్షణము. కవి నామము తెలిసినను వీరగాథ అప్రధాన కర్తృకముగా నుండుట తృతీయ లక్షణములోని అవాంతర లక్షణము. మౌఖిక ప్రసరణ (oral transmission) న దేశమంతయు వ్యాపించుట, మౌఖిక సంప్రదాయము (oral tradition) న తరతరములు జీవించుట వీరగాథల నాల్గవ లక్షణము. బహుజనాదర పాత్రత లేక జనప్రియత్వము (popularity) ఇందలి అవాంతర లక్షణము. వీరగాథ, నాటకమువంటి శుద్ధ పరాశ్రయ కవిత్వము (objective poetry). ఇది దీని ఐదవ లక్షణము.

వీరగాథలలో భాషయే కాక భావములును సరళముగానుండును వీరగాథలలో కొన్ని పడికట్టు వర్ణనలు పదేపదే ప్రయోగింపబడును. వీనిని 'వీరగాథల వారాను వర్తనములు' (ballad commonplaces) అందురు. ఇట్టి శైలీ సారళ్యమును, వారానువర్తనములను కలిగి యుండుట వీరగాథల ఆరవ లక్షణము. ఎంతటి ప్రతిభావ్యుత్పత్తులు గల కవియైనను సాంప్రదాయిక వీరగాథను తనంతతాను సృజింపలేడు. వీరగాథ ప్రజలలో సహజముగా పుట్టును; తరువాత దీనిపై కవిపేరు పడవచ్చును. ఇట్లు అనితర సాధ్యములుగా నుండుట వీరగాథల ఏడవ లక్షణము. ప్రపంచమున వివిధ దేశముల వీరగాథలలో ఒక ఏకసూత్రము కాన్పించును. అందుచే వీరగాథలు ప్రాక్తన మానవ సంఘమును, వసుధైక కుటుంబమును నిరూపింప సమర్థము లని చెప్పవచ్చును. ఇట్టి అద్వితీయ గుణము (unique charecter) ను గలిగియుండుట వీరగాథల ఎనిమిదవ లక్షణము. వీరగాథలు నీతిని

వాచ్యముగా బోధింపకున్నను, ధ్వనింప జేయును 'విధిబలీయము, మానవుడు నిమిత్తమాత్రుడు' అనునదియే వీనియందు ధ్వనితమగు నీతి. ఇట్టి నీతిని ధ్వనింపజేయుట వీరగాథల తొమ్మిదవ లక్షణము. వీరగాథలు జీవన సంగ్రామమును సామాన్య సైనికునివలె యథాతథముగా మనకు నివేదించుచు, జీవితములో ప్రతి ప్రస్థానము చివరను ఓటమి యున్నదను విషాద విషయమును ప్రతిధ్వనించుచుండును. ఇది వీరగాథల పదియవ లక్షణము. ఈ పది లక్షణములలోను కొన్ని వీరగాథలకు ఎక్కువగా వర్తించును; మరికొన్ని వీరగాథానికలకు ఎక్కువగా వర్తించును. వీరగాథలలో ఇతిహాస లక్షణములును, వీరగాథానికలలో జానపద గేయ లక్షణములును హెచ్చుగా కానవగును.

వీరగాథల ప్రాశస్త్యములు తెల్పు లక్షణములేగాక, వానిలో లోపములను తెలుపు లక్షణములును కొన్ని గలవు. సామూహిక రసానందమునే కాని, వ్యక్తిగత రసానందమును ఈయలేక పోవుట; పదములు వర్ణనలు పదే పదే పునరుక్తములగుట, కేవల పఠనము వలన ఇందలి కవిత్వము రసతృప్తి నీయకుండుట; సంఘటనలు ఘోరాతిఘోరముగా వర్ణింపబడుట, ఒకే పక్షము వారిని అభిమానించుచు రచన సాగుట; పర్యవసానమున ఏ విధమగు పరమార్థమును సాధింపకుండుట; ఛందో వైవిధ్యము లేకుండుట; మిక్కిలి పరిమితమగు పదజాలమును కలిగి యుండుట — మున్నగునవి వీరగాథల ప్రధాన లోపములు.

వర్తమాన కాలమున తెలుగు దేశి సాహిత్యమున విజృంభించిన 'బుఱ్ఱకథలు' వీరగాథానుకరణములే కాని సాంప్రదాయిక వీరగాథలు కానేరవు. ఈ బుఱ్ఱకథలకు పైన చెప్పిన ముఖ్య లక్షణములు లేవియు వర్తింపవు. కన్నడ దేశి సాహిత్యమందలి లావణీలను, మరాఠీ సాహిత్యమందలి 'పొవాడే' లను మన బుఱ్ఱకథలతో పోల్చవచ్చును

వీరగాథల వర్గీకరణము

ఏ సాహిత్యమందైనను వీరగాథలు ప్రధానముగా రెండు వర్గములుగా నుండును. తరతరముల నుండి మౌఖిక సంప్రదాయమున వచ్చుచున్న వీరగాథలు మొదటి వర్గము. వీనిని సాంప్రదాయిక (traditional ballads) అనియు, 'జనప్రియ వీరగాథలు' (popular ballads) అనియు పిలుతురు. ఈ సాంప్రదాయిక లేదా జనప్రియ వీరగాథలకు అనుకరణముగా ప్రత్యేక కవులచే రచింపబడిన వీరగాథలు రెండవ వర్గము. వీనిని 'సాహిత్య వీరగాథలు' (literary ballads) అందురు. (తెలుగులో ద్విపద కావ్యములిట్టివి) ఇందు మొదటి వర్గము మాత్రమే ప్రధానముగా పరిశీలింపబడుచున్నది. వీరగాథలనగా సాంప్రదాయిక వీరగాథలనియే భావము. ఇట్టి వీరగాథలను ఛందస్సునుబట్టి వర్గీకరించుటకన్న ఇతివృత్తమునుబట్టి వర్గీకరించుట సమంజసము. Prof. louise pound, Francis B. gummere మొదలగు పాశ్చాత్య విమర్శకులు వీరగాథల యితివృత్తములనే ప్రధానముగా గైకొని వర్గీకరించిరి.

తెలుగు విమర్శకులలో శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు, హరి ఆదిశేషువుగారు, ప్రొ॥ బి. రామరాజుగారు, నేదునూరి గంగాధరంగారు, పింగళి లక్ష్మీకాంతంగారు-వీరగాథల వర్గీకరణ విధానమును కొంతలోకొంత సూచించినారు. ఇందు శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారి వర్గీకరణము ప్రశస్తమైనది. వీరు 1953 లో సూచించిన వర్గీకరణముకన్న, 1961 లో చేసిన వర్గీకరణము మరింత హేతుబద్ధముగానున్నది. వీరు జానపద గేయవాఙ్మయము సంతతిని 'విడి గేయములు, 'కథా గేయములు, అను రెండు ప్రధాన భాగములుగా విడదీసిరి. (ఇవి పాశ్చాత్యులు చేసిన 'Folk songs : Ballads' అను విభాగములకు సరిగా అన్వయించును). ఇందు కథా గేయములలో

'జంగం కథలు, బొబ్బిలిపాట వంటివి, పదములు, స్త్రీల కథాగేయములు' అను నాలుగు విభాగములను సూచించిరి

తెలుగు వీరగాథలను వర్గీకరించుటలో మౌఖిక సంప్రదాయము, కాలప్రమాణము, భాషామాండలిక విభాగములు, ఇతివృత్తములు, ఛందస్సు, గాథాకారులు, పునరావృత్తి, జానపద వాద్యములు, ప్రధాన వీరులు, కులదైవములు, దర్శనములు-మున్నగువానిని ఆధారముగా చేసికొనవలెనని నా అభిప్రాయము. అయినను ఈ వర్గీకరణములో అతిముఖ్యమైన జానపద వ్యవహారమును విస్మరింపరాదు. నా యభిప్రాయమున జానపద కవిత్వము (folk poetry)ను పల్లె పాటలు లేక జానపదగేయములు (folk-songs) జానపద గేయకథలు లేక వీరగాథలు (ballads) అని రెండు ప్రధాన భాగములుగా విభజింపవచ్చును ఇందు వీరగాథలలో మరల రెండు రకములున్నవి: సాంప్రదాయిక వీరగాథలు (traditional ballads) లేక 'జనప్రియ వీరగాథలు' popular ballads—'వీరగాథానుకరణములు (ballads-of imitation) ఇందు సాంప్రదాయిక వీరగాథలను మూడు ప్రధాన విభాగములుగా విడదీయవచ్చును వీరగాథాచక్రములు (ballad-cycles), వీరగాథలు (ballads) వీరగాథానికలు లేక లఘువీరగాథలు (ballad lyrics) వీనిలో మొదటి విభాగమైన వీరగాథా చక్రములలో ఇతివృత్తములను బట్టి 'శక్తికథాచక్రము, పల్నాటి వీరకథాచక్రము, కాటమరాజు కథాచక్రము, వెలకంటివీరుని కథాచక్రము' అను శాఖలను గుర్తింపవచ్చును. 'ఎల్లమ్మకథాచక్రము, అంకమ్మకథాచక్రము, చౌడమ్మపాటలు, ఇతర శక్తికథలు' శక్తికథాచక్రము లోని అంతశ్శాఖలు

రెండవ ప్రధాన విభాగమైన వీరగాథలు ఛందస్సును బట్టి 'బొబ్బిలి వరుస కథలు, పదములు, జంగం కథలు' అనుమూడు వర్గ

ములుగా విడిపోవును. ఇందు పదములలో 'హరిహరీ పదములు, శారద పదములు అను అంతర్భేదములు కనవచ్చును. బొబ్బిలికథ, దేసింగు రాజుకథ, బాలనాగమ్మకథ, కాంభోజరాజుకథ, ముగ్గురు మరాఠీల కథ, సాసనాలు చిన్నమ్మకథ, కామమ్మకథ, లక్ష్మమ్మకథ, సర్వాయి పాపడుకథ, చిన్నపరెడ్డికథ, సదాశివరెడ్డికథ, కొమారరాముడికథ-మొదలగునవి 'బొబ్బిలి వసుసకథ'లకు ఉదాహరణములు. లక్ష్మణ మూర్ఛ, గంగావివాహము, శతకంఠ రామాయణము, కుశలాయకము, ధర్మాంగదచరిత్ర (వారుపాట)—మున్నగునవి హరిహరీ పదములు. శారాద రామాయణము, శారద హరిశ్చంద్ర, శారదసారంగధర-మున్నగునవి శారద పదములు. సిరియాళ మహారాజు చరిత్ర, ఖళ్యాణరాయ చరిత్ర, నిజలింగ చిక్కయ్యకథ, విరాటపర్వము, వామన విజయము, దేవయానిచరిత్ర మొదలగునవి జంగం కథలకు ఉదాహరణములు.

పైనతెల్పిన మూడవ ప్రధాన విభాగమైన వీరగాథానికలకు (లఘువీరగాథలకు) 'గుర్రాల గోపిరెడ్డిపాట, మానందిరెడ్డిపాట, ఉయ్యాలవాడ నరసింహారెడ్డిపాట, బుడ్డా వెంగళరెడ్డిపాట, ఓబుల రెడ్డిపాట, కొరుమన్నపాట, విరూపాక్షరెడ్డిపాట, ఈడిగరామన్న పాట, బండోళ్ళ కురుమలన్నపాట, రాచోటి రామయ్యపాట, వెంకట్రామిరెడ్డిపాట, గడేకల్లు నాగిరెడ్డిపాట, మల్లన్నపాట, ధర్మాపురం నరసింహునిపాట మొదలగునవి ఉదాహరణములు ఇవన్నియు కొలది నిముషములలో పాడబడు కథాత్మక లేదా కథాసూచక వీరగేయములు, వీరగాథా చక్రములు నెలలకొలది పాడబడు సుదీర్ఘకథనమును కలిగియుండును వీరగాథలు రెండు మూడు రాత్రులలో పూర్తియగును. కాబట్టి 'వీరగాథా చక్రములు, వీరగాథలు, లఘు వీరగాథలు' అను త్రివిధ వర్గీకరణము కొంతవరకును కాలప్రమాణ

మును బట్టి చేయబడినదని చెప్పవచ్చును. ఇవన్నియును సాంప్రదాయిక వీరగాథలు.

ఈ సాంప్రదాయిక వీరగాథలను అనుకరించుచు నేడు బయలు వెడలిన 'బుఱ్ఱకథలు, జముకుల కథలు, సుద్దుల కథలు, తందనాన కథలు, బతుకమ్మపాటలు' అనునవి 'వీరగాథానుకరణము'లనబడును. ఇందులో బుఱ్ఱకథలు-బొబ్బిలివరుస కథలకును, జంగం కథలకును అనుకరణములు. జముకుల కథలు-హరిహరీ పదములకు అనుకరణములు. సుద్దుల కథలు-కాటమరాజు కథలకును, తందనాన కథలు-బొబ్బిలి వరుస కథలకును; బతుకమ్మ పాటలు-ప్రాచీనములైన బ్రతుకమ్మ పాటలకును అనుకరణములని చెప్పవచ్చును. (చూడుడు పట్టీ-౩).

ఇప్పుడు 'శక్తికథలు, పల్నాటి వీరకథలు, కాటమరాజు కథలు' అను తెలుగు వీరగాథాచక్రములను గూర్చియు; 'బొబ్బిలి వరుస కథలు, పదములు, జంగం కథలు' అను వీరగాథలను గూర్చియు, వీరగాథానికలు లేక లఘువీరగాథలను గూర్చియు, బుఱ్ఱకథావీరగాథానుకరణ ప్రక్రియలను గూర్చియు కొంతవివరముగా తెలిసికొందము.

శక్తికథాచక్రము (The Ballad-cycle of Shakti)

శక్తిఆరాధనము భారతదేశమున అతిప్రాచీన కాలమునుండియు కలదు శక్తులు అనంతవిధములు. ఇవి యన్నియును ఆదిశక్తియొక్క వివిధావతారములే జానపదులు ఎల్లమ్మ, అంకమ్మ, గంగమ్మ, పోలేరమ్మ, ముత్యాలమ్మ మున్నగు ఆదిశక్తుల నారాధింతురు ఈ యారాధనా రూపములే మన పల్లెలలో జరుపబడు గ్రామదేవతల జాతరలు. ఈ జాతరలలో ఆయాశక్తుల కథలను మాల మాదిగలు గానము చేయు చుందురు. ఎల్లమ్మ కథలు, అంకమ్మ కథలు, చౌడమ్మ పాటలు, పోలేరమ్మకథ, మాతాపురాణము, ఆదిపురాణము లేక ఆరంజోతి

పట్టిక — ౧.


జానపద కవిత్వము (Folk Poetry)
పల్లెపాటలు లేక జానపద గేయములు (Folk Songs)
వీరగాథలు లేక జానపద గేయకథలు (Ballads)
సాంప్రదాయిక వీరగాథలు (traditional ballads) లేక, జనప్రియ వీరగాథలు (popular ballads)
వీరగాథానుకరణములు (ballad imitations)
వీరగాథాచక్రము (ballad-cycles)
వీరగాథలు ballads
వీరగాథానికలు, లేక లఘువీరగాథలు (balladlings)
బుఱ్ఱకథలు
జముకుల కథలు
సుద్దుల కథలు
తందనాన కథలు
(బతుకమ్మ పాటలు)

- వీరగాథాచక్రములు (ballad-cycles)
  - శక్తి కథా చక్రము
    - ఎల్లమ్మ కథా చక్రము
    - అంకమ్మ కథా చక్రము
    - చౌడమ్మ కథా చక్రము
    - ఇతర శక్తి చక్రము
  - పల్నాటి వీర కథాచక్రము
  - కాటమ రాజు కథాచక్రము

- వీరగాథలు (ballads)
  - బొబ్బిలి వరుస కథలు
  - పదములు
    - హరిహరీ పదములు
    - శారద పదములు
  - జంగం కథలు

ఇవి మున్నగునవి తెలుగులో వ్యాప్తియందున్న శక్తి వీరగాథలు. ఈ దేవ శక్తులన్నియు ఆదిశక్తి యొక్క అవతారములే కావున ఈ గాథలన్నింటిని ఒకేఒక వీరగాథా చక్రముగా భావించుటయు యుక్తము. ఈ గాథాచక్రమునకు 'శక్తికథాచక్రము' అని పేరిడవచ్చును. ఇట 'శక్తి'అనగా 'ఆదిశక్తి' అని యర్థము. ఈ శక్తి కథాచక్రములో ఎల్లమ్మ కథలు, అంకమ్మ కథలు తమతమ ప్రత్యేకతను చూపుచున్నవి అవి కూడ ప్రత్యేక కథాచక్రములుగా పర్యవసించుచున్నవి.

నేను పరిశోధించినంతవరకును ఎల్లమ్మ కథాచక్రమున తొమ్మిది గాథలును, అంకమ్మ కథాచక్రమున మూడు గాథలును కలవని తెలియుచున్నది 'మఱ్ఱిచెట్టు కథ. జలగన్న పార్వతికథ, రేణుక పుట్టుక, రేణుక కల్యాణము, లేక రేణుక రాయభారము, గిరిరాజు యుద్ధము లేక రేణుక యుద్ధము, పరశురాముని జననము, పరశురాముని యుద్ధము, గవరమ్మ గాజులు లేక గొంతెమ్మ కథ (గొంతాలమ్మ కథ), జంపన్న వెలుగొండవెళ్ళుట'-అనునవి ఎల్లమ్మ కథాచక్రములోని వివిధ వీరగాథలు వీనిని 'పరశురాముని కథలు' అనియు, 'గౌతుపురాణము' అనియు పిలుచుచుందురు. 'అంకమ్మ కథ, రవద్దేవిరాజుకథ, గంగురాజుకథ, అనునవి అంకమ్మ కథాచక్ర సంబంధులైన వీరగాథలు వీనికి 'అంకమ్మ పాంగెము' అని జానపదులలో వ్యవహారము కలదు ఈ రెండు కథాచక్రములను ఆదిశక్తి కథాచక్రములోని అంతశ్శాఖలుగా తలంపవలెను. చౌడమ్మ పాటలు లఘువీరగాథలనవచ్చును. ఈ లఘు కథలన్నింటిని వరుస క్రమమున కూర్చి ఒక పెద్ద ద్విపదపురాణముగా వ్రాయబడిన తాళపత్ర గ్రంధమును నేను చూచితిని దానికి 'చౌడు పురాణము' అని పేరు. అదియును వీరగాథాచక్రమే పోలేరమ్మ కథవంటివి విడిగానున్న శక్తి కథలు.

పల్నాటి వీరకథాచక్రము (The Ballad-cycle of Palnadu)

వీరగాథాచక్రముల సర్వలక్షణములను పుణికి పుచ్చుకొన్నది పల్నాటి వీరకథాచక్రము. ప్రాచీన తాళపత్ర గ్రంధములలో ఈ కథా చక్రమునకు 'పలనాటి వీరభాగవతము' అను పేరు కానవచ్చు చున్నది. 'పల్నాటి వీరచరిత్ర' అను పేరు ఆధునికులు పెట్టినది. జాన పదులు ఈ కథాచక్రమును 'చెన్నుడుకథ' అని పిలుచుచున్నారు. ఇది ఆంధ్రుల చారిత్రక వీరగాథాచక్రము. క్రీ॥ శ॥ 12వ శతాబ్దమున జరిగిన సంఘటనమిది. తెలుగున లభ్యమగుచున్న వీరగాథలలో ఇది ప్రాచీనతమమైనది. ఇంతకన్న ప్రాచీనములైన వీరగాథలు ఇతర భారత సాహిత్యములందును కానరావు. పంద్రెండవ శతాబ్దముకంటె ప్రాచీనమైన వీరగాథలు ప్రపంచమందెచ్చటను లేవని పాశ్చాత్య విమర్శకులు నిర్ణయించినారు. దీనిని బట్టి మన పల్నాటి వీరగాథల ప్రాశస్త్యము మరింత ప్రస్ఫుటమగుచున్నది.

పల్నాడు నేటి గుంటూరు మండలములో నొక ప్రాంతము. దీనిని క్రీ॥ శ॥ 12వ శతాబ్దమున హైహాయవంశపురాజులు పాలించిరి. వీరు కార్తవీర్యార్జునుని సంతతివారు. పల్నాటి సీమను పాలించుటచే వీరిని పల్నాటిహైహాయులందురు. వీరు ఆత్రేయ గోత్రజులనియు, ఇంటిపేరు 'చాగి' (సాగి) వారనియు తెలియుచున్నది. ఈ పల్నాటి హైహాయవంశము క్రీ॥ శ॥ 1103 ప్రాంతమున 'మందడి రేవి నాయకుడు' అను సామంతునిచే స్థాపింపబడెను. ఈ వంశమున తెలియవచ్చు మొదటి పాలకుడు సాగిబేతరాజు (క్రీ॥ శ॥ 1103-1110).

ఈ పల్నాటి సీమను క్రీ॥ శ॥ 1334 నుండి 1147 వరకును 'అనుగురాజు' (అలుగురాజు) అను హైహాయుడు పాలించెను. ఇతని పుత్రులే నలగామరాజు, మలిదేవరాజు వీరు సవతి తల్లుల బిడ్డలు. అనుగురాజు మరణానంతరము పల్నాటిరాజ్యము విభక్తమయ్యెను.

నలగాముడు గురజాలను, మలిదేవుడు మాచెర్లను పాలింపదొడగిరి. శాసనములను బట్టి నలగాముని పాలనాకాలము క్రీ॥ శ॥ 1147-1162 వీరగాథలను బట్టి యితడు 1182 తరువాత గూడ నుండెనని చెప్ప వచ్చును. 'నాయకురాలు' నామాంతరముగల నాగమ్మ నలగాముని మంత్రిణి బ్రహ్మనాయుడు మలిదేవుని మంత్రి నాగమ్మయు బ్రహ్మ నాయుడును పరస్పరము స్పర్థాళువులగుటచే అంతర్యుద్ధము (civil-war) జరిగెను ఈ అంతర్యుద్ధము క్రీ॥శ॥ 1178-1182 మధ్యకాల మున జరిగెనని చారిత్రకులు నిర్ణయించిరి. ఇంకను కొందరు క్రీ॥ శ॥ 1181-82 వ సంవత్సరములో జరిగెనని నిర్ధారించిరి. (చూడుడు పటలు 4, 5, 6).

అనుగురాజునకు తన కూతురు మైలమదేవినిచ్చి పెండ్లిచేసి, పల్నాటి సీమను అరణముగానిచ్చిన 'చందవోలురాజు'-వెలనాటి రెండవ గొంకరాజు (రెండవ కులోత్తుంగచోడ గొంకరాజు) గా చారిత్రకులు నిర్ణయించిరి. ఇతని కాలము క్రీ॥ శ॥ 1132-1161 ఇతని పుత్రుడు వెలనాటి చోడుడని నామాంతరముగల రెండవ చోడ రాజు (రెండవ కులోత్తుంగ రాజేంద్ర చోడయు), ఇతని కాలము క్రీ॥ శ॥ 11-61-1181 ఇతడు నలగాముని మేనమామ; పిల్లనిచ్చిన మామకూడ కావచ్చును. యుద్ధమున నితడు నలగామునకు సహా యము చేసినట్లు తెలియుచున్నది.

మలిదేవునకు పిల్లనిచ్చిన 'వీరసోముడు' కల్యాణమునేలిన కల చూరి బిజ్జలుని పుత్రుడగు సోమేశ్వరుడని చారిత్రకుల మతము 'సోనిదేవ' 'రాయమురారి' అనునవి యీతని బిరుదములు. ఈ కల చూరి సోమేశ్వరుని కాలము క్రీ॥ శ॥ 1165-1177 మలిదేవుని మామ యగు ఈ వీరసోమునకు 'కొమ్మరాజు' అను పుత్రుడును, 'అలరాజు' అను పౌత్రుడును గలరని వీరగాథలను బట్టి తెలియుచున్నది. కాని

పట్టిక — 4.

పల్నాటి హైహయ రాజ వంశము (వీరగాథలనుబట్టి)

- విష్ణువు
  - బ్రహ్మ
    - నారదుడు
      - కృతావీరుడు (భార్య : కృత)
        - కార్తవీర్యుడు (పది లక్షల మంది భార్యలు)
          - కోటి మంది పుత్రులు
            - పదునాలుగు కోట్లమంది మనుమలు
              - ⋮
                - వీరకామేంద్రుడు (భార్య : వీరమాచాంబ)
                  - అనుగురాజు
                  - బిరుదురాజు
                  - అర్ధరాజు
                  - తెప్పలిరాజు
                  - తేజస్సురాజు
          - (నాలుగు కోట్లమంది కూతుండ్రు)
      - 2
      - 3
      - 4
    - ఆయువు

పట్టిక – 5.

అనుగు రాజు

(ముగ్గురు భార్యలు)

- పెంపుడు కొడుకు పెద్దన్న బాదరాజు (దొడ్డనాయని జ్యేష్ఠ పుత్రుడు)
- (మైలమదేవికి)
  - నలగామ రాజు
    - కూతురు : రత్నాల పేరమ్మ (భర్త : అలరాజు)
- (భూరమాదేవికి)
  - కామరాజు
  - నరసింగ రాజు
  - పెరుమాళ్ళ రాజు
  - పృథ్వీ రాజు
- (వీరవిద్యలదేవికి)
  - పెదమల దేవుడు (భార్య : సిరాదేవి)
    - విజుడు రాజు
  - పినమలి దేవుడు
  - బాలమలి దేవుడు

బ్రహ్మనాయని వంశక్రమము. (వీరగాథలను బట్టి)

- కేతినాయడు
  - భేతినాయడు
    - దొడ్డనాయడు (జమదగ్ని అవతారము)
      భార్య : శీలమ్మ (రేణుక అవతారము)
      - పెద్దన్న బాదరాజు
        భార్య : లఘువాంబ
        (అనుగు రాజునకు దత్తపుత్రుడు)
      - బ్రహ్మనాయుడు
        (పరశు రాముని అవతారము)
        భార్య : ఐతమ్మ
        - బాలచంద్రుడు
          భార్య : మాంచాల
      - పేర్నీడు
        భార్య : గౌరాంబ
        (వీరు బాలచంద్రుని రహస్యముగా సాకిన దంపతులు)
      - సూర్నీడు
      - మలిసీడు

చరిత్రలో కలమారి సోమేశ్వరుని సోదరుల ప్రసక్తియున్నది కాని పుత్రపౌత్రులను గూర్చిన వివరములేవియును లేవు. కనీసము నామము లైనను లేదు. నాకు లభించిన తాళపత్ర గ్రంధములలో వీరసోముడు "చోడవంశమునందు శోభిల్లురాజు, కాశ్మీరు గోత్రమున ఘనమైన రాజు" అని వర్ణింపబడినాడు.

పల్నాటి వీరకధలలో ఎక్కువ భాగము బ్రహ్మనాయనియందు పక్షపాతమును జూపుచు వ్రాయబడినట్టివే. ఇవి బ్రహ్మనాయని అవతార పురుషునిగా చిత్రించినవి ఈ చిత్రణము నమ్మదగినది కాదు. బ్రహ్మనాయనియందును కొన్ని లోపములున్నవి. అతని శీలము నందును కొన్ని నీలినీడలు కానవచ్చుచున్నవి. ఇట్టి నీలినీడలను ప్రదర్శించు వీరగాధలు నాకు లభించినవి. బ్రహ్మనాయుడు, అనుగురాజును తన తండ్రియగు బొడ్డనాయని సంహరించి, నలగామరాజుని సింహాసన మెక్కించెనని [illegible] 11 అను చరిత్రకారుడు వ్రాసినాడు దీనిని సమర్ధించు వీరగాధ నాకు లభించినది. ఇట్లే అలరాజు మరణమునకు బ్రహ్మనాయుడే ముఖ్యకారకుడని నిరూపించు వీరగాధ కూడ నాకు పల్నాటిలో లభించినది. బ్రహ్మనాయుడు, తన కంటెను, తన అన్న యగు పెద్దన్న బాదరాజు కంటెను మహాబలశాలియగు అలరాజును ఏ విధముగానైనను చంపించవలెనను కుట్రతో అతనిని గురజాల రాయబారమునకు పంపినాడని యీ వీరగాధలో నున్నది.

నాగమ్మ, వీరగాధలలో చిత్రింపబడినట్లు దుష్టురాలును, నీచురాలునుగాదు. ఆమె అనల్పమగు రాజకీయ ప్రజ్ఞకలిగిన బుద్ధి శాలిని! 'నాయకురాలు' ఆమెకు అన్వర్ధనామధేయము! ఈ నాయకు రాలికిని బ్రహ్మనాయనికిని మధ్యగల రాజకీయస్పర్ధలే పల్నాటి యుద్ధమునకు మూలకారణములు కాని, కాని శైవ వైష్ణవ మత భేదము లెంతమాత్రమును కాజాలవు. అసలు అట్టి భేదములు ఆ కాల

సుంలోలేవు బ్రహ్మనాయుడు శివుని బంగారు పుష్పములతో పూజించు అగ్రశ్రేణికి చెందిన శివభక్తుడు !

వీరగాథలను బట్టి బ్రహ్మనాయుడు జయించినట్లుగా కనబడు చున్నను, స్థానిక చరిత్రలను బట్టి నలగాముడే జయించినట్లు తెలియు చున్నది. యుద్ధావసానమున బ్రహ్మనాయుడు నలగామునకు మరల పట్టము కట్టినట్లుగ కొన్ని వీరగాథలలో గలదు. మరికొన్ని వీరగాథ లలో నలగాముడు కొమ్మరాజుచే చంపబడెననియు, యుద్ధానంతరము బ్రహ్మనాయుడు, కన్నమదాసు-వీరిరువురే మిగిలిరనియు, బ్రహ్మ నాయుడు యుద్ధమున మరణించిన వీరులందరిని బ్రతికించి, వారితో గుత్తికొండ బలమును ప్రవేశించెననియుగలదు. ఈ యుద్ధముతో పల్నాటి హైహయవంశము అంతరించెనని చెప్పవచ్చును. తరువాత ఈ పల్నాటి ప్రాంతమును కాకతీయులు ఆక్రమించిరి.

ఈ యుద్ధమున మలిదేవుని పక్షమున పోరిన పెద్దన్న, కొమ్మ రాజు, బ్రహ్మనాయుడు, కన్నమదాసు, బాలచంద్రుడు మున్నగు వీరులకు మాత్రమే 'పల్నాటి వీరులు' అని పేరు. నలగాముని పక్ష మున పోరిన వీరులకు ఈ పదము వర్తింపదు. ఈ పల్నాటి వీరుల సంఖ్య అరువదియారు అనుటకు ఎక్కువ ప్రమాణము లున్నవి.

పల్నాటి వీరగాథాచక్రములో ఒక్క బాలచంద్రుని కథ మాత్రమే పండిత లోకములకు పరిచితమైనది. దీనిని మొట్ట మొదట ప్రకటించిన వారు అక్కిరాజు ఉమాకాంతంగారు. ఇది శ్రీనాథ విర చితము. పింగళి లక్ష్మీకాంతంగారు పరిష్కరించిన పల్నాటి వీర చరి త్రలో పదునొకండు వీరగాథలున్నవి కాని నా పరిశోధనము వలన ఈ కథాచక్రమున సుమారు ఇరువదియైదు వీరగాథ లున్నవని తేలి నది. వీనిలో పెక్కు కథలు తాళపత్ర గ్రంథములందు చివికిపోవుచు, గాథాకారుల జిహ్వాగ్రములందు కొనయూపిరితో నున్నవి. శ్రీనా

ధుడు, మల్లయ్య, కొండయ్య అను కవులు రచించిన వీరగాథలు కొన్ని నేడు లభించుచున్నవి ఈ కవులలో ఒక్కొక్కరు ప్రత్యేక ముగా ఈ గాథాచక్రమంతటిని వ్రాసియుందురు. కాని యిట్లు ప్రత్యే ముగా ఒకే కవి విరచితముగానున్న సంపూర్ణ గాథాచక్రమేదియు నేడు లభించుటలేదు. కొన్ని వీరగాథలు ఒక కవివి, మరికొన్ని వీర గాథలు వేరొక కవివి లభించుచున్నవి. నాకు శ్రీనాథ విరచితము లైన వరుసక్రమమునన్న పది కథలు లభించినవి. అక్కిరాజు వారికి పై ముగ్గురు కవులు రచించిన మూడు రకముల బాలచంద్రుని కథలు లభించినవి.

1962 ప్రాంతమున పల్నాటిలో నున్న ముదిగొండ వీరభద్ర కవి అనునతడు, పల్నాటి వీరగాథల నన్నిటిని అనుసరించి 'వీరభాగ వతము' అను పద్యకావ్యమును రచించెను. పల్నాటి వీరగాథాచక్ర మునొక్క సంపూర్ణేతి వృత్తమును తెలిసికొనుటకు ఈ పద్యకావ్యము మిక్కిలిగ తోడ్పడుచున్నది. మదరాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమునను, తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థ లిఖిత పుస్తక భాండాగారమునను, కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషద్గ్రంథాలయమునను, గుంటూరు నెల్లూరు మండలములలో నున్న 'వీరవిద్యావంతు' లనెడి గాథాకారుల కడను పల్నాటి వీరగా థలకు సంబంధించిన తాళపత్ర గ్రంథములు పెక్కుగలవు.

గుంటూరు నెల్లూరు మండలములలో పర్యటించగా నాకు ఇరు వది వీరగాథలున్న మూడు పెద్ద పెద్ద తాళపత్ర గ్రంథములు లభిం చినవి. వీనిలో పెక్కు గాథలు సాహిత్య లోకమునకు పరిచయము లేని వినూత్న వీరగాథలు ! పింగళి లక్ష్మీకాంతంగారు పరిష్కరించిన- విజయ వాడ విశాలాంధ్ర ప్రచురణాలయము వారు 1961 లో ప్రకటిం చిన 'పల్నాటి వీరచరిత్ర' లో 'కల్లుప్రతిష్ఠ' 'బాలచంద్రుని యుద్ధము'

అను రెండు వీరగాథలు తప్ప తక్కిన వన్నియును మిక్కిలి సంక్షిప్త రూపములు. ఇవి విశ్వసింపదగినవి కావు. దీనికిని, జానపదులలో వ్యాప్తి యందున్న పల్నాటి వీరగాథలకును ఏ విధమగు సంబంధమును లేదు. నేను పరిశీలించినంతవరకును, పల్నాటి వీరగాథాచక్రమున ఈ క్రింది వీరగాథలున్నవని తెలియుచున్నది.

1. పెద్దన్న పెళ్ళిరాయబారము లేక పెద్దన్న బాదరాజు పెళ్ళి కథ.

2. బ్రహ్మనాయుడు పుటక

3. యాత్రకథ లేక దక్షిణాది యాత్రకథ

4. పేర్నీడు యుద్ధము లేక పేర్నీడు చందోలు యుద్ధము

5. తెప్పలిసేడు యుద్ధము లేక తెప్పలిసేడు ఊరకోట యుద్ధము

6 ఆరణగండ్ల యుద్ధము లేక బ్రహ్మనాయని ఆరణగండ్ల యుద్ధము

7. నాయకురాలి కథ (దీనిలో అనుగురాజు మరణము వరకును ఒక కథ, తరువాత బ్రహ్మన మాచెర్ల కేగుట వరకు వేరొక కథ కావచ్చును).

8. అనుగురాజు మరణము లేక మైలమ్మ సాగుమానము

9. రాచగావు కథ లేక శివనందుల కోట దోపు

10 రాజుల పెళ్ళికథ

1. బాలుని పుటక (వివాహమును ఇందే కలదు)

2. కోడి పోరు — గోపు ఒరుగు : ఇది పెద్ద వీరగాథ. దీనిలో మరల ఐదు కాండలు గలవు : (i) ఒప్పందము, (ii) అర్ధనాల

చిట్టి మల్లుడు కథ లేక రావిపడాలు కోడిని దెచ్చేకాండ, (iii) కోడి పూర్వజన్మ, (iv) బాలగోపన్న కోడి పందెము లేక పాలవాయి కోడి పందెము; (v) కన్నమనేని యుద్ధము--గొప్ప సంస్కారము.

13. మండాది వలస కథ.

14. మందపోటు కథ—లంకన్న ఒరుగు

15. గురజాల యుద్ధము

16. అలరాచమల్లుగారి గురజాల రాయబారము

17. కల్లు ప్రతిష్ఠ

18. బాలునికథ : ఇది సుదీర్ఘమైన వీరగాధ. దీనిలో మరల ఎనిమిది కొండలుగలవు (1) బొంగరంపుటక, (2) బొంగరాలాట, (3) అంతర్వేదిగానికథ (4) సబ్బాయిచాటువ, (5) మాంచాల మేడసవరణ, (6) అనపోతురాజు ఒరుగు, (7) మేళ్ళవాగు యుద్ధము (8) కారెంపూడి యుద్ధము

19. బాలుని యుద్ధము-ఉత్తరకాండము-మరణము

20. గుఱ్ఱాల సవరణ లేక గుఱ్ఱాల చాటువ

21 అమ్మవారి పుటక

22. కొమ్మరాజు యుద్ధము

23 పేర్నీడు సన్నిగళ్ళ యుద్ధము

24. కన్నమనీడు చింతపల్లి యుద్ధము

25. కల్లిపాడుకథ లేక కల్లి ఒరుగు (బ్రహ్మన్న విరుగు)

ఈపల్నాటికథలను పిచ్చుకుంట్లు పాడుదురనుట తప్పు. పిచ్చుకుంట్లు ఈ కథలను పాడెడి హక్కులేదు. వీనిని పాడువారు 'వీరవిద్యావంతులు' అనబడెడి మాలలు, వీరిని 'పల్నాటివారు' అనియు పిలుచుటకలదు వీరు గుంటూరు, నెల్లూరు మండలములలో వ్యాపించియున్నారు. ఈ వీరగాథాగానమున వీరకోడు (పంబజోడు), తిత్తి, కత్తి, డాలు ఉపయోగింతురు ప్రధాన గాథకుడు పల్నాటివీరునివలె పండ్రెండు బిరుదములతో వేషమును ధరించును. ఈ వీర విద్యావంతులకు యుద్ధక్షేత్రమగు కారెంపూడిలో గురుపీఠము కలదు. పిడుగువారను నియోగి బ్రాహ్మణులు దీనికి అధిపతులు. వీరిని 'పల్నాటి వీరాచార పీఠాధిపతులు' అందురు. పల్నాటి వీరారాధనము ఒక ప్రత్యేక మతముగా ఆచరింపబడుచున్నది. ఈ వీరారాధకులు అన్ని కులములలోను గలరు. వీరిని 'ఆచారవంతులు' అందురు. వీరందరికిని పీఠాధిపతియే గురువు. యుద్ధక్షేత్రమగు కారెంపూడిలో పల్నాటి వీరుల గుడియున్నది. దీని దగ్గర ప్రతి సంవత్సరమును కార్తిక మాసములో వీరోత్సవము జరుగును.

కాటమరాజు కథాచక్రము (The Balled-cycle of KatamaRaju)

ప్రాచీనమును ప్రశస్తమును అగు చారిత్రక వీరగాథలలో పల్నాటి వీరకథల తరువాత ఎన్నదగినవి కాటమరాజుకథలు. ఇవి యొక సుదీర్ఘకథాచక్రముగా నేర్పడియున్నవి. కాని పల్నాటివీర కథలను గూర్చి జరిగినంత పరిశోధనము వీనిని గూర్చి జరగలేదు. అందుచే ఈ వీరగాథావృత్తములోని పెక్కుగాథలు సాహిత్యలోకమునకు అపరిచితములుగ నుండిపోయినవి. తెలుగు వీరగాథలలో ఇంత పెద్ద 'గాథావృత్తము' (ballad-cycle) మరియొకటిలేదు. దీనిలో మొత్తము ముప్పదిరెండు వీరగాథలు కలవని నా పరిశీలనమువలన తెలిసికొంటిని. యథాక్రమమున వానినామములు.

1. వల్లురాజకథ (వలురాజు కథ లేక ఆవుల వలురాజు కథ:

2. పంపాద్రి కథ

3. పెద్దిరాజు కథ

4 సింహాద్రి రాజుకథ

5. ఎరనూకరాజు కథ

6. నలనూకరాజు కథ

7. పోలురాజు కథ : దీనిలో మరల ఆరు అంతర్భాగములున్నవి :

    1. చంద్రగుప్తుని చాటున
    2. మల్లికాదేవి చాటున
    3. ముక్కంటి చాటున లేక బ్రాహ్మణ చాటున
    4. జంగాల చాటున
    5. కపోతచాటున
    6. గయాడు చాటున

8. బల్లికురువ పోట్లాట

9. కరియావుల రాజుకథ

0. కాటమరాజుకు పట్నంకట్టిన కథ లేక కాటమరాజు పట్టాభిషేకము.

1. పాపనూక కథ

12. ఆవుల మేపు : (దీనికి మూడు నామాంతరములు కలవు. 'ఉత్తరాది అవులమేపు'-'కాడమరాజు ఉత్తరాది ఆవులమేపు'— 'ఆవుల మేపులు : ఉత్తరకాండము)'.

13. పాలేటి కధ లేక గంగతర్కము లేక గంగ-కాటమరాజు తరక వాదము

14. ఎఱ్ఱయ్య తరకవాదము

15. జన్నివాడ కథ : (దీనికి నాలుగు నామాంతరములున్నవి.)

'దక్షిణాది ఆవుల మేపు'-'ఆవుల మేపులు : దక్షిణకాండము'—'చదరంగం కధ' - పుల్లరి కథ'.

16. ఘట్టు రాయబారము లేక కల్లి రాయబారము

17. కోటిపాట తాటివృక్షం తెచ్చేకధ

18. బొంగరాల కధ. (దీనికి మూడు నామాంతరములు గలవు : 'ముమ్మయ్య పోచయ్య బొంగరాలు', 'వేడుక బొంగరాల కథ', 'అలుగుల పోలు').

19. ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట : దీనిలో ఏడు కాండలున్నవి :

1. చల్లవారి జగడము, లేక 'ఊర్లమాని కధ', లేక తిక్క నామాత్యుని కథ'
2. బొల్లావు జగడము
3. బీర్నీడు యుద్ధము
4. కరియావుల రాజు యుద్ధము
5. బాలరాజుల యుద్ధము
6. ఆవుల యెద్దుల జగడము — ఎఱ్ఱయ్యల యుద్ధము
7. కాటమ రాజు యుద్ధము

20. లగుమంచి కథ

21. శక్తి రన్న కథ

ఈ కథలన్నియు తాళపత్ర రూపమున యాదవగాథాకారుల యిండ్లలో నున్నవి. ఇవికాక, 'పాప నూకవలపోత', 'అగుమంచి వలపోత', 'పల్లి కోడపుటక', 'గంగపుటక', 'భైరవ కురువ యుద్ధము' — అను కథలు కూడ ప్రచారమున నున్నట్లు తెలియుచున్నది.

కాటమరాజు చంద్రవంశ క్షత్రియుడు. ఇతడు విష్ణుమూర్తికి డెబ్బదె నాల్గవ తరము వాడనియు, శ్రీకృష్ణునికి ఇరువది మూడవ తరము వాడనియు కొన్ని వీరగాథలలో నున్న వంశవృక్షములనుబట్టి తెలియుచున్నది. ఈ సుదీర్ఘ వీరగాథాచక్రమున కాటమరాజు పితామహుడగు ఆవుల వలురాజు నుండి కాటమ రాజు వరకును - మూడు తరములకు సంబంధించిన ముప్పది రెండు వీరగాథలున్నవి. ఈ వీర గాథలన్నియు పరస్పర సంబంధము కలిగి, చక్కని వరుసక్రమములో ఒక పెద్ద యితిహాసము (epic) వలె నున్నవి

'ఎలమంచి' ని పాలించెడి 'కవులావుల గంగు రాజు' నకు 'గంగమ్మ' యను భార్యయందు 'వలురాజు, హరిపాలుడు, నందగోపాలుడు, గోవర్ధనుడు' - అను నల్వురు పుత్రులు కలిగిరి. వీరందరు 'ఖండె మొండెముల కోట' నేలు 'కలభూత గంగురాజు' తో యుద్ధము చేసి మరణించిరి. ఆవుల వలురాజు భార్య 'వల్లమ్మ'. ఈ దంపతులకు 'సింహాద్రిరాజు, పెద్దిరాజు, ఎర నూకరాజు, పోలురాజు, అను ఐదుగురు పుత్రులును, 'కొసురమ్మ' లేక 'కొమరక్క' అను కుమార్తెయు పుట్టిరి. వల్లురాజు తరువాత జ్యోతిష్కుల ఆదేశమునుబట్టి ద్వితీయ పుత్రుడగు పెద్దిరాజు సింహాసన మెక్కెను. ఇతడు ఎలమంచిని పదేండ్లు పాలించెను. తరువాత ఇతడు సోదరులతో పంపాద్రికి తరలివచ్చెను. పంపాద్రిలో ఏడేండ్లు పాలించెను.

పెద్ద రాజునకు తప్ప తక్కిన అన్నదమ్ములందరికీ సంతానము కలిగెను. పెద్దిరాజును అతని భార్య పెద్దమ్మయు సంతానార్థమై కల్యాణపట్టణములో నున్న సోమేశ్వరుని సేవింపబోయిరి. అట పెద్దిరాజునకు 'కాటమరాజు' అను పుత్రుడును, 'పాపనూక' అను పుత్రికయు కలిగిరి. పాపనూక దుష్టనక్షత్రమున జన్మించినది. అందుచే పెద్దిరాజు వాలికేతువ రాజుతో యుద్ధముచేసి 'ఆర్లపెంట' రణరంగమున నిహతుడయ్యెను. ఏడేండ్ల బాలుడైన కాటమరాజు వాలికేతువ రాజుపై, అతనిని చంపి, తండ్రిపగ తీర్చుకొనెను. పెద్దమ్మ సహగమనము చేసెను.

సరిగా పెద్దిరాజు మరణించు సమయమునకే ఆతని సోదరులు నలుగురును, వివిధ స్థలములలో, పరోపకారార్థము యుద్ధములుచేసి తమ తమ శరీరములను త్యజించిరి. సింహాద్రిరాజు శ్రీకూర్మముపై దండెత్తి సింధుబళ్ళాని రాజుతోపోరి చనిపోయెను, ఎరనూకరాజు ఏనుగనాథుని కొండకుపోయి ఎఱ్ఱ భూపతితో యుద్ధముచేసి చనిపోయెను. నలనూకరాజు నున్న బెజవాడకుపోయి, దానిని పాలించు నందికేశవరాజుతోపోరి మరణించెను. పోలురాజు చెఱుకూరి దగ్గర, శ్రీరంగపట్టణమేలు చోడానిచే పంపబడిన ముక్కంటితో యుద్ధము చేసి మడిసెను.

సింహాద్రి రాజు భార్య 'సింహాద్రి సీత' ఈ దంపతులకు 'కరియావుల రాజు' అను కొడుకును, 'చిట్టి నూక' అను కూతురును పుట్టిరి. కరియావుల రాజు ఓరుగంటి ప్రతాప రుద్రుని సేనానియగు బేతాళునితో ఏకాంగి కయ్యముచేసి జయించెను. ఇతని భార్య పేరు 'నాగమాంబిక' లేక 'కరియావులనాగ'. చిట్టి నూక భర్త పేరు 'కల్లందుల పోలినేడు'. ఇతడు భైరవ కురువ యుద్ధములో చనిపోయినాడు. చిట్టి నూక భర్తతో 'సాగుమానము' చేసినది. ఈ దంపతులకు 'పోచయ్య' అను పుత్రుడు కలడు.

ఎరనూకరాజు భార్య 'ఎరనూక సీత'; పుత్రుడు 'భట్టావుల రాజు'. ఇతడు ఓరుగల్లు బేతాళుని తమ్మునితో ఎక్కటి కయ్యము చేసి అతనిని పరిమార్చినాడు. ఇతని భార్యపేరు 'సూరమ్మ' లేక 'సూర మాంబిక'.

నలనూక రాజు భార్య 'నలనూకసీత'. వీరి కొడుకు 'పెయ్యాల ఎట్టియ్య'. ఇతడు పాలేటికడ గంగతో వాదించెను. ఇతని భార్య 'భయ్య మాంబిక'.

పోలురాజు భార్య 'సిరిదేవి'. వీరికి 'భక్తిరన్న', 'అయితమరాజు' 'ముమ్మయ్య' అను ముగ్గురు కొడుకులును, 'అగుమంచి' లేక అక్కన్న అను కూతురును గలరు. 'పల్లికొండ' పోలురాజునకు మంత్రి పోలు రాజు చెరుకూరి కడ మరణింపగా పల్లికొండ బాలరాజులను తీసికొని పంపాద్రికి పోవుచుండెను. మార్గమధ్యమున బల్లికురువ దగ్గర ముక్కంటి మనుమలు బాలరాజుల నెదిరించిరి. పల్లికొండ బోల్లావును ప్రార్థింపగా, అదివచ్చి శత్రువులను తరమివేసినది.

పోలురాజు పుత్రులలో అయితమరాజు దొనకొండకు పాలకు డయ్యెను పెద్దవాడగు భక్తిరన్న ('బత్తినన్న' అని జానపదుల ఉచ్చారణ) కాశికి పోవుచు, కల్యాణ పట్టణములో నున్న కాటమ రాజును, పాప నూకను తెచ్చి దొనకొండలో నుంచెను. విష్ణుస్వరూ పుడగు కాటమ రాజునకు గోగణము నంతటిని ఇచ్చి పట్టము కట్టిరి. అతడు శ్రీశైల ప్రాంతమున పశువులను మేపుకొనుచుండెను. పెయ్యాల యెట్టియ్య, పద్మరాఘవుడు అతనితో నుండిరి. పాపనూక దుష్టనక్షత్రమున జన్మించుటచే ఆమెను దొనకొండ నగరము బయట నొక మేడలో నుంచిరి.

భక్తిరన్న భార్య 'నల్ల మేడ' లేక 'నల్లమాంబ'. ఈ భక్తిరన్న కాశికి బోయి వల్లురాజునకును, పెద్ది రాజాదులకును, వారి వారి

భార్యలకును, మంత్రులకును, మంత్రుల భార్యలకును గయలో పిండ ప్రదానము చేసెను. ఇతడు కాశిలో నుండగా, కాటమరాజాదులు ఎఱ్ఱగడ్డపాటి పోట్లాటలో కూలిరని తెలిసి, వెంటనే వేమురపుపడలో దొనకొండకు వచ్చి, పాపనూకను మేడనుండి తప్పించి, యాదవ కాంత లందరికిని సహగమనము చేయు నాజ్ఞాపించి, తాను ఎఱ్ఱగడ్డ పాటికి పోయి సోదరులకును ఇతర బంధువులకును పాలేటిలో పిండ ప్రదానము చేసెను.

అయితమరాజు దొనకొండకు పాలకుడు. ఇతని భార్య 'సేతి వారి పోతు'. ఈ దంపతులకు 'అల్లుదాడెన్న' అను కొడుకును, 'సిరి గిరమ్మ' అను కూతురును గలరు. యుద్ధ సమయమున తమ వంశాంకురమును నిలుపుకొనుటకై యాదవులు ఈ అల్లు దాడెన్నకు కొంత సైన్యమును సహాయముగానిచ్చి కటకమునకు పంపివేసిరి. అయితమ రాజు తన పుత్రికయగు సిరిగిరమ్మను చిట్టినూక కుమారుడగు పోచయ్య కిచ్చి పెండ్లి చేసెను. పోలురాజు తృతీయ పుత్రుడగు ముమ్మయ్య భార్యపేరు 'చిన్నమల్లు'. ఈ ముమ్మయ్యయు పోచయ్యయు యుద్ధ సమయమున దొనకొండలో బొంగరము లాడుచుందురు.

పోలురాజు పుత్రికయగు అగుమంచి లోకోత్తర సౌందర్యవతి. ఈమె భర్త పేరు పుత్తమరాజు. ఇతడు ఈమెకు మేనత్త కొడుకు. (కొమరమ్మ పుత్రుడు). ఈ పుత్తమ రాజు ఓరుగల్లులో ప్రతాపరుద్రుని వెంకె గుఱ్ఱమును స్వారిచేసిన వీరుడు. అగుమంచి - పుత్తమ రాజుల పెంపుడు కొడుకు పోచయ్య, పోచయ్య పసిబాలుడుగా నున్నప్పుడు అతని తల్లియగు చిట్టినూక భర్తతో సహగమనము చేసినది. అందుచే ఆ బాలుని అగుమంచి పెంచి పెద్ద చేసినది.

పెద్దిరాజాదుల సోదరియగు కొమరక్క లేక కొమరమ్మ పత్త్రి పేరు 'పందుముల పాపినాయుడు' ఇతడు పోలురాజుకడ మంత్రి పల్లికొండ ఈ కొమరక్కకు పెంపుడుకొడుకు. 'పుత్తమరాజు', 'నాచకూళ్ళ నాయుడు' కొమరక్కకు నిజపుత్రులు. 'చట్టువారి ఎఱ్ఱయ్య', 'పుల్లాపుల కేశవయ్య' అను మరి యిరువురు కూడ ఈమె పుత్రులుగా వీరగాథలను బట్టి తెలియుచున్నారు. కొమరమ్మ సంత తిలో పల్లికొండ వరపుత్రుడు. ఇతడు మొదట వల్లురాజునకును, తరు వాత పోలురాజునకు, పిమ్మట అయితమ రాజునకును మంత్రిగా నున్నట్లు తెలియుచున్నది. చట్టువారి ఎఱ్ఱయ్య కోటపాడునుండి తాటి వృక్షమును పెకలించి తెచ్చిన మహావీరుడు. నాచకూళ్ళ నాయుడు పాపనూకను పెండ్లాడవలసినవాడు. కాని ఆమె దుష్టపు త్రముని జన్మించుటచే ఆ పెండ్లి తప్పిపోయినది. (చూడుడు-పట్టి 7)

21802

శ్రీశైలముకడ ఆవులను మేపుచున్న కాటమరాజు, అక్కడ క్షామము వచ్చుటచే దక్షిణ భూములకు తరలివచ్చుచుండెను. కనిగిరి సీమలో పాలేటి యొడ్డున గంగతో కాటమరాజు తర్కవాదముచే జరపినాడు. మొదట వ్యతిరేకించినను చివరకు ఆమెకు చేయెత్తి మ్రొక్కినాడు. ఆలమందతో నెల్లూరి సీమను ప్రవేశించి, నల్లసిద్ధి రాజుతో పుల్లరి ఒప్పందము చేసికొనెను. తన ఆలమందకు బోయలచే నష్టము వాటిల్లుటచే, నల్లసిద్దికి పుల్లరినీయక, తిరిగి ఎఱ్ఱగడ్డపాటికి వచ్చెను నల్లసిద్ధిరాజుపంపిన భట్టురాయబారము ఫలింపలేదు. ఎఱ్ఱగడ్డ పాడులో జరిగిన ఘోర యుద్ధములో కరియావులరాజు-ఎఱ్ఱసిద్ధిరాజు తోను, ఖట్టావులన్న - పాపసిద్ధిరాజుతోను, అయితమరాజు - గండ గోపాలరాజు కస్తూరి రాజులతోను, ముమ్మయ-ఉండవెల్లి విరిగోపు తోను, నాచకూళ్ళనాయుడు-గుత్తిభీమునితోను, పోచయ్య-తిర్ణమల తిప్పయ్యతోను, కాటమరాజు-నల్లసిద్ధిరాజుతోను పోరాడిరి. కడపు యుద్ధమున యాదవులు జయించిరి. కాటమరాజు తనపగతీర్చుకొనెను

పట్టి 7

కాటమరాజు వంశవృక్షము (వీరగాథలను బట్టి)

కవులావుల గంగురాజు
(భార్య గంగమ్మ)

- ఆవుల వలురాజు (వల్లమ్మ)
  - సింహాద్రిరాజు (సింహాద్రిసీత)
    - కరియావులరాజు
    - చిట్టినూక (భర్త : కాటమ రాజు
  - పెద్దిరాజు (పెద్దమ్మ)
    - కాటమ రాజు భార్య :
    - పాపనూక
  - ఎరనూక రాజు (ఎరనూక సీత)
  - నలనూక రాజు (నలనూక సీత)
    - పెయ్యలఎట్టయ్య లేక పయ్యావులఎట్టయ్య
  - పోలురాజు (సిరిదేవి)
  - కొమరక్క లేక కొమరమ్మ
    - భర్త: పందుముల పాపినాయడు
- హరిపాలుడు
- నందగోపాలుడు
- గోవర్ధనుడు


(నాగ, మాంబిక)
కల్లందుల పోలినేడు)
పోచయ్య
(భార్య : సిరిగిరమ్మ)
(మర్లవారి గంగ లేక వీరగంగ)
ఎరనూకసీత
భట్టావుల వల్లభన్న లేక
భట్టావులరాజు
(సూరమాంబిక)
(భయ్య మాంబిక)
సిరిదేవి
భర్త. పందుసుల పాపినాయడు
పల్లికొండ
పుత్తమ రాజు
చట్టు వారి ఎల్లయ్య (?)
నాచ కుంళ్ళ నాయుడు
పుల్లా పుల కౌశ పయ్య ?)
(శక్తిరన్న
(నల్లమాంబ)
అయితమరాజు
(నేతివారిపోతు)
పుమ్మయ్య
(చినమల్లు)
అగుమంచి
(భర్త : పుత్తమరాజు)
అల్లుదాడెన్న
సిరిగిరమ్మ
(భర్త : పోచయ్య)

ఈ కథాచక్రమున నల్లసిద్ధిరాజు, ఖడ్గతిక్కన చారిత్రక వ్యక్తులు. ఓరుగంటి ప్రతాపరుద్రుని ప్రసక్తిగల వీరగాథలును నాకు లభించినవి. పల్నాటియుద్ధము క్రీ॥ శ॥ 12 వ శతాబ్ది చతుర్థపాదమున జరుగగా, కాటమరాజు ఎఱ్ఱగడ్డపాటి పోట్లాట క్రీ॥ శ॥ 13 వ శతాబ్ది చతుర్థపాదమున జరిగినది. ఇది కాకతీయ మహారాజ్ఞి రుద్రమదేవి పాలనాకాలము చివరిభాగమున, అనగా ప్రతాపరుద్రుడు యువరాజుగానున్నప్పుడు జరిగినదని శాసనాధారములనుబట్టియు, వీరగాథలనుబట్టియు తెలియుచున్నది. అనగా కాటమరాజు-నల్లసిద్ధిరాజుల యుద్ధము క్రీ॥ శ॥ 1280-1297 మధ్యకాలములో జరిగినది. మనుమసిద్ధియే నల్లసిద్ధియనుట సరికాదు. మనుమసిద్ధి పుత్రుడు నల్లసిద్ధి. ఇతడు నెల్లూరును పాలించిన తెలుగు చోళుడు. ప్రతాపరుద్రుని యౌవరాజ్యకాలమే (క్రీ॥ శ॥ 1280-1296) నల్లసిద్ధికాలము. ఈ నల్లసిద్ధియే కాటమరాజునకు ప్రత్యర్థి.

నెల్లూరు రాజ్యములోని పచ్చిక బీళ్ళలో తన గోగణమును మేపుకొనుటకు కాటమరాజు నల్లసిద్ధితో పుల్లరి ఒడంబడికను చేసికొనెను. నెల్లూరి సీమలో నున్నంతకాలమును తన మందలో పుట్టిన కోడెదూడలను నల్లసిద్ధికి ఇత్తునని ఒప్పుకొనెను. కాని అతడు ఒడంబడికనుమీరి పచ్చిక బీళ్ళనే కాక, వరిపొలములను సహితము మేపివైచెను. నల్లసిద్ధి భార్య కుందమాదేవి, బోయలచే కాటమరాజుగారి ఆలమందను పొడిపించెను. నల్లసిద్ధికి ఈ విషయము తెలియదు ఈ గోహత్య నల్లసిద్ధియే చేయించెనని కాటమరాజు భావించి, దానికి ప్రతిక్రియగా పుల్లరి నెగవేసెను. అందుచే ఇరువురకును యుద్ధము సంభవించెను.

ఈ కాటమరాజు కథాచక్రమును శ్రీనాథుడు రచించినట్లుగా జనశ్రుతియేకాక, కొందరు గాథాకవుల వాక్యములును సాక్ష్యమిచ్చుచున్నవి. కాని శ్రీనాథుని పేరుతోనున్న వీరగాథ ఒక్కటి కూడ నేడు లభించుటలేదు. గంగుల పినయెల్లయ రచించిన ఎఱ్ఱగడ్డపాటి

పోట్లాటను వేటూరి ప్రభాకరశాస్త్రిగారు పరిష్కరించిరి ఇందుమూడు వీరగాధలున్నవి. మద్రాసు, తిరుపతి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములలో ఐదు కథలు మాత్రమేకలవు. తక్కిన కథలన్నియును ప్రజలలోనే యున్నవి. నేను సుమారుగ ఇరువది కథలకు సంబంధించిన తాళపత్ర గ్రంధములను సంపాదించితిని. ఈ ప్రతులవలన పైన తెల్పిన గంగుల పినయెల్లయతోపాటు మరి ఆరుగురు ప్రాచీన జానపదకవులు వెలుగునకు వచ్చిరి. వారిపేర్లు : "మద్దులేటికవి, మల్లయ్య, కనబుండి ఘట్టయ్య, కట్టెబోయిన మారయ్యకవి, మంగళపురి వెంకటాద్రి, పల్యాచెన్నయ్య".

ఈ కాటమరాజు కథలను 'కొమ్ములవారు' అను మాదిగలు పాడుచుందురు. వీరు యాదవులను యాచించి జీవింతురు యాదవులలో కొన్ని శాఖలవారు కూడ ఈ కథలను పాడుచున్నారు. వీరిని 'సద్దులగొల్లలు' 'తెరచీర భక్తులు'అను నామములతో వ్యవహరింతురు.

యాదవుల కులదైవము గంగ. ఈమె ఆంధ్రదేశపు నగల ప్రధాన గ్రామదేవతలలో నొకతె. కొన్ని గ్రామములలో ఈ గంగకు జాతరలు అతివైభవముగా జరుపుదురు. ఇట్టిగంగ జాతరలలో కాటమరాజు కథలను పాడుట ఆచారము.

ఎల్లమ్మకథలు, అంకమ్మ కథలు, పల్నాటి వీరకథలు, కాటమరాజు కథలు - అను ఈ నాలుగు వీరగాధాచక్రముల లోను సంవాది సంఘటనలు హెచ్చుగానున్నవి. తెలుగులో ఈ నాలుగు గాధాచక్రములతోపాటు రాయలసీమలో జంగములు పాడుచున్న 'వెలకంటి వీరుని కథాచక్రమొకటి వ్యాప్తియందున్నదని తెలియుచున్నది.

బొబ్బిలి వరుస కథలు

నెలల తరబడి పాడబడు వీరగాధాచక్రముల తరువాత, రెండు మూడు రాత్రులలో పాడబడు వీరగాధలను పరిశీలింపవలసియున్నది.

ఈ వీరగాథలలో 'బొబ్బిలి వరుసకథలు' పదములు, జంగంకథలు' అను మూడు ప్రధాన విభాగములను గుర్తింపవచ్చును. బొబ్బిలి రథ వరుసలోను (8 + 8 + 9 లేదా 10 మాత్రలోక పాదము), తద్భేదములలోను (8 + 8 గాను, లేదా 8 + 9 (10) గాను) ఉండు వీరగాథలన్నియును 'బొబ్బిలి వరుసకథలు' అనబడును. ఇవి యెక్కువగా చారిత్రక సాంఘిక సంఘటనా జనితములు. "హరిహరీనారాయణావి నారాయణా!, కరుణించి మమ్మేలు కమల లోచనుడా!" అను జంపె వరుసలో నుండు కథలును, శారద వరుసలో (3 + 5 + 5 + 3 మాత్ర లోకపాదముగా) నుండు కదలును 'పదములు' అనబడును. రగడలు, పద్యములు, దరువులు కీర్తనలు కలిగి, యక్షగానములను, హరికథలను పోలిన రచనలు జంగం కదలు. పదములు, జంగం కథలు ప్రధానముగా పౌరాణికేతి వృత్తములను కలిగియుండును

బొబ్బిలి వరుసకథలను నాలుగు వర్గములుగా విభజింపవచ్చును 'చారిత్రకములు, సాంఘికములు, జానపదములు, పౌరాణికములు'. ఇందు చారిత్రకములలో 'స్పష్టచారిత్రకములు, అస్పష్ట చారిత్రకములు' అను రెండు అంతశ్శాఖలు గలవు. అట్లే యితివృత్తములను బట్టి సాంఘిక వర్గములో 'పేరంటాండ్రు, సాహసికులు, బందిపోట్లు, గజదొంగలు, గ్రామ కక్షలు — హత్యలు, కుటుంబ కలహములు, లేచిపోవుటలు' అను ఏడు అంతశ్శాఖలను గుర్తింపవచ్చును

బొబ్బిలి కథ, దేసింగురాజుకథ, జగపతి రాజు కథ లేక పెద్దాపురం కోడి పుంజుల కథ, కొమార రాముడి కథ, రాణీ శంకరమ్మ కథ, సదాశివరెడ్డికథ, నల్లసోమనాద్రి కథ లేక గద్వాల సోమనాద్రి కథ, రాజా రామేశ్వరరావుకథ, కర్నూలు నవాబుకథ, ఉయ్యాలవాడ నరసింహారెడ్డికథ- మొదలగునవి స్పష్టచారిత్రక వీరగాథలు. బంగారు తిమ్మరాజుకథ లేక దేవరాయలుకథ, ముగ్గురు మరాఠీల

కథ లేక ఆరెమరాటీలకథ, బాలనాగమ్మకథ, కుంటిమల్లారెడ్డికథ, వేమనకథ, బళ్ళారి కొండ్రాయుడికథ మొదలగునవి అస్పష్టచారిత్రక వీరగాథలు.

కన్యకామ్మవారికథ, కామమ్మకథ, సన్యాసమ్మకథ, మండపేట పాపమ్మకథ, శృంగవరపుకోట ఎరుకమ్మకథ, లక్ష్మమ్మకథ, సాసూలు చిన్నమ్మకథ, వీరరాజమ్మకథ, నల్లతంగాళ్ కథ, తిరుపతమ్మ కథ, ఎరుకల నాంచారికథ, రావులమ్మకథ, సరోజనికథ, ఈడిగ దేవమ్మకథ, అంజమ్మకథ, ఉయ్యూరు వీరమ్మకథ లేక గొల్లల వీరమ్మ కథ, గూడూరు నారాయణమ్మకథ, సతీరంగమ్మకథ మున్నగునవి సాంఘిక వీరగాథలలో పేరంటాండ్రశాఖకు చెందినవి. సర్వాయి పాపడుకథ, చిన్నపరెడ్డికథ సాహసికుల శాఖకు చెందును. బందిపోట్ల శాఖలో 'మలగర బాలేసాబుకథ' పేర్కొనదగినది. మియ్యాసాబు కథ, పండుగ శాయన్నకథ, నక్కపల్లిరాముడుకథ, దువ్వన్న దొర పాట-ఇత్యాదులు గజదొంగల శాఖకు చెందును. 'గ్రామకక్షలు—హత్యలు' అను శాఖలో కుంటిపుల్లారెడ్డికథ, యల్లమందనాయుడు కథ, చెన్నకృష్ణారెడ్డికథ, దొర్నిపాడు వెంకటరెడ్డికథ, పరిగరామ కృష్ణారెడ్డికథ, సుబ్బిరెడ్డికథ, ఒడ్డుకింద భయ్యారెడ్డికథ పేర్కొనదగినవి. కండెపు సుబ్బయ్యగారికథ 'కుటుంబ కలహములు' అనుశాఖకును, మందలోడుకథ 'లేచిపోవుట' (elopement) అనుశాఖకును చెందును.

గాంధారికథ, కాంభోజరాజుకథ, కమ్మవారిపణతి-పసల బాలుడుకథ, ఎలనాగిరెడ్డికథ, రక్తకొమారుడుకథ, రత్నాంగికథ, కాశీమజిలీ కథలు మొదలగునవి జానపద వీరగాథలు. రామకథా సుధార్ణవము, ఆండాళ్ చరిత్రము లేక శ్రీరంగమాహాత్మ్యము, వరాహావతార చరిత్రము లేక పందికథ, పెద్దకాపుగారికథ, వెంకటేశ్వరుని కథ, మల్లికదేవమ్మకథ, జరాసంధునికథ, కౌశాంబిరాజుకథ, పర్వతాల మల్లారెడ్డికథ, కొమిరెల్లి మల్లన్నకథ-ఇత్యాదులు పౌరాణిక వర్గమునకు చెందిన బొబ్బిలివరుస కథలు. (చూడుడు పట్టీ-8)

పట్టిక – 8.

- వీరగాథలు
  - బొబ్బిలి వరుస కథలు
    - చారిత్రకములు
      - స్పష్ట చారిత్రకములు
        - పేరంట్రాండు
      - అస్పష్ట చారిత్రకములు
    - సాంఘికములు
      - సాహసికులు
      - బందిపోట్లు
      - గజదొంగలు
      - గ్రామ కక్షలు-హత్యలు
      - కుటుంబ కలహములు
      - లేచిపోవుటలు
    - జానపదములు
    - పౌరాణికములు
  - పదములు
    - హరిహరీ పదములు
    - శారదపదములు
  - జంగం కథలు

మొత్తముపై బొబ్బిలి వరుస కథలలో అర్ధభాగము కవిత్వము, అర్ధభాగము సంగీతము ఉండును. అందుచే వీనికి పాడునప్పుడు ఉన్నంత రసపుష్టి చదువునప్పుడు ఉండదు. పల్నాటి వీరకథలలోను, కాటమరాజు కథలలోను సంగీతముకన్న సాహిత్యమునకు ఎక్కువ ప్రాధాన్యముండుటచే, అవి పాడునప్పుడే కాక చదువునప్పుడును రసవంతములుగనే ఉండును. బొబ్బిలి వరుస కథలిట్లుకాక, తంబుర శ్రుతితో గుమ్మెటల లయతో పాడునప్పుడు మాత్రమే హృదయావర్జకముగా నుండును. కథాప్రధానములగుటచే వీనిలో రసవద్ఘట్టములు కూడ అక్కడక్కడ మాత్రమే గోచరించును.

పదములు - జంగం కథలు

వీరగాథలలో బొబ్బిలి వరుసకథల తరువాత ఎన్నదగినవి 'పదములు - జంగం కథలు'. ఇందు పదములు రెండు విధములు 'హరిహరీపదములు', 'శారద పదములు'. హరిహరీ నారాయణాది నారాయణా! కరుణించి మమ్మేలు కమలలోచనుడా!" అను వరుసతోను, పునరావృత్తితోను ఉండునవి హరిహరీ పదములు. ఇవి ఖండగతి ద్విపదచ్ఛందముల సమ్మేళనమున ఏర్పడినవని చెప్పవచ్చును. ఈ వరుసలో పాదమునకు రెండు దళములుండును. మొదటి దళమున మాత్రల క్రమము 5 + 5 + 5 + 5 గాను, రెండవ దళమున 5 + 5 + 5 + 5 గాను ఉండును. హరిహరీ పదములన్నియును పౌరాణికేతి వృత్తములను గలిగి యుండును — ముఖ్యముగా రామాయణ సంబంధములు ఎక్కువ. ఈ పదములు పాడునప్పుడేకాక చదువునప్పుడు సహితము రసతృప్తినీయగల కవితాపుష్టిగల రచనలు. ఇవి దేశి సాహిత్యమునకు శిరోభూషణములని విమర్శకుల మెచ్చుకోలు. వసగాడ సన్యాసివంటివారు ఉత్తమ పదకవులు. ఈ హరిహరీ పదములు క్రీ. శ. 1850 నుండి విశాఖ మండలమున విజృంభించినవి.

శారదపదములు, హరిహరీ పదములంత యున్నత మైనవికావు. ఇవి నృత్త ప్రధానమగు దరువులు. అంత్య ప్రాసనియముతో పాదమునకు 3 + 5 + 5 + 3 మాత్రలతో సాగురచనలు. (కొన్ని పాదములు 5 + 5 + 3 గా సాగుట కూడ గలదు). ఇవి ఎక్కువగా ఆట తాళము నడకగలవి. ఈ శారద పదములను తెలంగాణమున శారద కాండ్రు పాడుచుందురు.

జంగం కథలో ప్రధాన కథాభాగము 'రగడ' అను ఛందమున సాగును. బొబ్బిలి కథలోని వరుసకు యతి ప్రాసలు బిగించుటచే ఈ జంగం రగడ ఏర్పడినదని నా నమ్మకము. ఈ రగడలో పాదమునకు 8 + 8 + 9 మాత్రలుండును. మన జంగం కథలు మహారాష్ట్రుల కాలక్షేపములకు ప్రతిబింబములని కొందరు విమర్శకుల తలంపు. ఈ జంగం కథలు హరిహరీ పదములంత 'ప్రాచీనమైనవికావు. ఈ శతాబ్ది ప్రారంభమున గుంటూరు మండలమున తలయెత్తినవి. జంగం కథలు హరికథతోను, యక్షగానముతోను, తెలంగాణ మందలి చిరుతల కథతోను సన్నిహిత సంబంధమున్నదని చెప్పవచ్చును. ముద్రితములైన జంగం కథలు కొల్లలు! కవిత్వ విషయమున మాత్రము ఇవి గుల్లలు, రసవద్రచన నూటికిని కోటికిని ఒకటి ప్రత్యక్షమగు చుండును. తంబుర గుమ్మెటల ఆర్భాటము తో పాడునప్పుడు మాత్రమే యివి రసవంతములు వీనిని చదివి ఆనందించుట కష్టము.

వీరగాథానికలు లేక లఘువీరగాథలు (Balladlings)

ఒక గంటలోపుగాని, లేదా కొలది నిముషములలో గాని పాడబడు గేయకథలు 'వీరగాథానికలు' లఘువీరగాథలు' (ballad lings). వీనిని 'పదములు', పాటలు' అను పేర్లతో వ్యవహరింతురు కాని, వీరగాథకులవలె వీనికి 'కథలు' అను నామమును ఉపయోగింపరు నేను మౌఖిక ప్రచారమునున్న లఘువీరగాథలను సుమారు

ఎనుబది వరకును సేకరించితిని. కథాఖ్యానము యొక్కనిడివిని బట్టి వీనిని ప్రధానముగా రెండు వర్గములుగా విడదీయవచ్చును : 1. కథాత్మకములు, 2. కథాసూచకములు బుడ్డా వెంగళరెడ్డి పాట, అప్పలాపురం చెన్నారెడ్డి పాట, చిన్నమునెమ్మ పాట, చాకలి దుడుమన్న పదము, వానదేవుని పాట మున్నగునవి కథాత్మకములగు వీరగాథానికలు. ఇవి ఒక గంట లోపులో పాడబడును. గుత్తాల గోపిరెడ్డి పాట, మానందిరెడ్డి పాట, నారసింహారెడ్డి పాట మున్నగునవి కథాసూచకములగు వీరగాథానికలు. ఇవి కొలది నిమిషములలో పూర్తి యగును.

ఇతివృత్తమునుబట్టి పరిశీలించినచో లఘువీరగాథలలో ఆరు వర్గములు గోచరించును : చారిత్రకములు, విప్లవ జన్యములు, సాంఘికములు, దానవీర ప్రశంసలు, జానపదములు, పౌరాణికములు చారిత్రకములలో 'వీరమరణములు, వీర ప్రశంసలు' అను రెండు అంతశ్శాఖలు గలవు అట్లే సాంఘికములను వర్గములో 'గ్రామకక్షలు—హత్యలు, స్వైరిణులు - భర్తృహంతలు, పందెములు — స్పర్థలు, ఆత్మత్యాగములు - కట్టపదములు, విధివైపరీత్యములు-ప్రమాదము'— అను ఐదు అంతశ్శాఖలను గుర్తింప వచ్చును.

దొరవారి నరసింహారెడ్డిపాట, ధర్మాపురం నరసింహునిపాట, చిన్నపరెడ్డిపాట, అల్లూరి సీతారామరాజుపాట మున్నగునవి వీరమరణములకు చెందిన చారిత్రక గాథానికలు. పిచ్చుకుంట్లపాడు నారసింహారెడ్డిపాట, మీరుట్ల చిన్నమల్లేశునిపాట, ఓబులరెడ్డి పాలాటపు కోపు, పెనుగొండకోట మున్నగునవి వీరప్రశంసచేయు చారిత్రక గాథానికలు.

నల్లగొండ మండలమునను, దాని పరిసరములందును వ్యాపించి యున్న పాటలు-ముఖ్యముగా రేణికుంట రామిరెడ్డిపాట, చిలకమ్మ

పాట, పసునూరి వెంకటరెడ్డిపాట, యలకపల్లి యాదగిరిపాట, గొప్పె ముక్కల గోపాలరెడ్డిపాట, కొంత కొండలరెడ్డిపాట, దొడ్డికొమరయ్య పాట మొదలగునవి విప్లవ జన్యములగు వీరగాథానికలు (తెలంగాణా విప్లవము : 1945 49).

సాంఘికవిషయములలో గుర్రజాల గోపిరెడ్డి, మానందిరెడ్డి, గడేకల్లు నాగిరెడ్డి, బండిఓళ్ళ కురుమలన్న, గుడిపాటి చలమయ్య, మల్లారెడ్డి సలపల అమ్మినాయుడు మున్నగువారిపై గల పాటలు గ్రామకక్షలకు హత్యలకు సంబంధించినవి. ఉద్దాల సుబ్బులుపాట, చిన్నమునెమ్మ పాట, సిరసోపిపాట, గుంటూరు ఆదెమ్మపాట మున్నగునవి 'స్వైరిణులు-భర్తృప్రహంతలు' అను విభాగమునకు చెందును. అప్పలాపురం చెన్నారెడ్డిపాట, గొజ్జపోతుల పందెము మొదలగునవి 'పందెములు-స్పర్ధలు' అను అంతశ్శాఖలోనివి. లలికట్టుపదము, ఒద్దిరాజులపాట, బోనకాటపరెడ్డిపాట, పసులమ్మగండి, వరదరాజమ్మపాట ఇత్యాదులు ఆత్మత్యాగముతో కూడిన కట్టుపదములు ఎల్లల చెరువు పొంగిన పాట, మూసి పొంగినపాట, పల్నాటి ప్రళయము, పెన్నేటి పొంగు, అల్లునిపాట, జనగామ రైలు ప్రమాదము, జడ్చర్ల రైలు ప్రమాదము మొదలగునవి 'విధివైపరీత్యములు-ప్రమాదములు' అను అంతశ్శాఖకు చెందిన లఘువీరగాథలు.

బుడ్డావెంగళరెడ్డి, పుద్దపల్లి లక్ష్మమ్మ, యాదాళ్ళ నాగమ్మ, చిన్న అండ్లూరు శివమ్మ, డొక్కా సీతమ్మ మున్నగు వారిని గూర్చి అల్లబడిన పాటలు దానవీర ప్రశంసలు. ఎట్టపాపపాట, చాకలి దుడుమన్నపదము లేక వీరనాగమ్మపదము, వానదేవునిపాట, భూపతి రాజుపదము, బొత్తుడుపాట, ఒలియపాచ్చావుపాట మున్నగునవి జానపదములు. రాములపాట, మాయలేడిపాట, సీతమ్మచెర, గరుట పచ్చిపాట, అశోకవనము, ముద్దుటుంగరము, లక్ష్మణమూర్ఛ, కుశలవుల

పుట్టుక, మంగమ్మపాట, తురకబూబమ్మపాట, జాలోరిగంగ, చెంచీత పాట మున్నగునవి పౌరాణికములు.

ఈ వీరగాథానికలలో చారిత్రక వీరమరణములు, విప్లవ వీర మరణములు, గ్రామకక్షల మూలమున సంభవించిన హత్యలు, ఆత్మత్యాగములతో కూడిన కష్టపదములు, ప్రకృతితెచ్చిన ప్రమాదములు- ఇవి కరుణరస ప్రధానములు. ఇట్టి పాటలను పాశ్చాత్యులు 'planctus' లేక 'lamenting ballads' అందురు. మన విమర్శకులు వీనికి 'జాలిపాటలు', 'కన్నీటిపాటలు' అనుపేర్లు పెట్టిరి. వీరప్రశంసలగు గాథానికలలో వీరము, పందెములకు సంబంధించిన గాథానికలలో పట్టుదల, భర్తృహంతలగు స్వైరిణుల పాటలలో వారి క్రౌర్యగర్హణమును ద్యోతకమగును. దానవీర ప్రశంసలలో ప్రజలకు వారియెడల గల కృతజ్ఞతలను వెల్లడియగును. జానపదములలో అద్భుతరసము, పౌరాణికములలో భక్తిరసము హెచ్చు (చూడుము పట్టీ-9).

వీరగాథానుకరణములు—బుఱ్ఱకథలు

పైద చర్చింపబడిన వీరగాథాచక్రములు, వీరగాథలు, వీరగాథానికలు-అను మూడు వర్గములును తెలుగు సాంప్రదాయిక వీరగాథా కవిత్వమునకు చెందినవి. ఈ సాంప్రదాయిక వీరగాథా కవిత్వములోని కొన్ని ప్రక్రియలను అనుకరించుచు ఆధునిక కాలమున 'బుఱ్ఱకథలు, జముకులకథలు, సుద్దులకథలు, బ్రతుకమ్మపాటలు'-అనునవి బయలుదేరినవి. ఈ అనుకరణ ప్రక్రియలలో నేడు బుఱ్ఱకథలు విశేష ప్రచారముననున్నవి. ఇవి బొబ్బిలి వరుస కథలనుండియు, జంగం కథలనుండియు రాజకీయ ప్రబోధము కొరకు 1942 ప్రాంతమున ప్రభవించినవి. గుంటూరు మండలము వీని పుట్టిల్లు.

తంత్రి + బుఱ్ఱ = తంబుఱ. ఈతంబుఱతో చెప్పుకథలు 'తంబుఱ కథలు'. ఈ సమాసములో 'తం' లోపించి, శకటరేఫకు పూర్వపు

పట్టిక – 9.

వీరగాధానికలు లేక లఘువీరగాథలు

(Balladlings)



ద్విత్వమువచ్చి, 'బుఱ్ఱకథలు' అను నామము ఏర్పడియుండును. లేదా గుమ్మెటలకు 'బుఱ్ఱలు' అను వ్యవహారము గుంటూరు మండలమున గలదు. బుఱ్ఱలు కొట్టుచు చెప్పు కథలు కావున 'బుఱ్ఱకదలు' అయి యుండవచ్చును.

ఈ బుఱ్ఱకదలలో సాధారణగా జంగంరగడ, ముగ్గురు మరాటీల కథలోని సై సై వరుస, కాంభోజరాజుకథలోని తందనాన వరుసలు ప్రయోగింపబడుచుండును. సర్వాయిపాపని కథ వరుస (ఏల వరుస), జముకుల వరుస (హరిహరీ పదములవరుస), శారద వరుసలు కూడ బుఱ్ఱకథలలో అచ్చటచ్చట ప్రవేశపెట్టబడుచుండును. శ్రీయుతులు సుంకర సత్యనారాయణ, వారణాసి సత్యనారాయణశాస్త్రి మున్నగువారు చేయితిరిగిన బుఱ్ఱకథా రచయితలు. బుఱ్ఱకథాగానమున గుంటూరులోని శ్రీ షేక్‌నాజర్ అమోఘ ప్రజ్ఞాశాలి !

1946-48 మధ్యకాలమున భారత జాతీయ నాయకులపై బుఱ్ఱకథలు అసంఖ్యాకముగా బయలుదేరినవి రాజమహేంద్రవరములోని కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు, కాళహస్తి తమ్మారావు అండ్‌సన్స్ మున్నగు గ్రంధ ప్రకాశకులు బుఱ్ఱకథలను కోకొల్లలుగా ముద్రించుచున్నారు.

ఈ బుఱ్ఱకథలలో ప్రబోధాత్మకములు హెచ్చు. చారిత్రకములు పౌరాణికములు, వీరగాధాజన్యములు—అనువర్గములకు చెందు బుఱ్ఱ కథలును గలవు. ప్రబోధాత్మకములగు బుఱ్ఱకథలలో రాజకీయ, సాంఘిక, జాతీయ ప్రబోధములకు ఉద్దేశించినవియును, ప్రభుత్వ ప్రచారమునకు ఉద్దేశించినవియును గలవు.

హరిహరీ పదములను అనుకరించుచు పుట్టిన ఆధునిక ప్రక్రియ 'జముకుల కథలు', 'సుద్దుల కథలు' కాటమరాజు కథలకు అనుకర

ములు తెలంగాణమున బొబ్బిలి వరుస కథలను అనుకరించుచు 'తంద నాన కథలు'ను, సాంప్రదాయికములగు బ్రతుకమ్మ పాటలను అనుకరించుచు ఆధునికములగు బ్రతుకమ్మ పాటలును బయలుదేరినవి. (చూడుడు, పట్టీ-10).

ఇకముందట వీరగాథల రసపోషణ, వీరగాథాకవిత్వములోని వారానువర్తనములు, వీరగాథల భాష, వీరగాథల ఛందోరీతులు, వీరగాథాగానమునందలి సంగీతము-అను విషయములు చర్చింపబడును.

వీరగాథలు - రసపోషణ

వీరగాథలలో వీరము ప్రధానరసముగానుండును. లాక్షణికులును, విమర్శకులును వీరరసములో ఇరువది నాలుగు ప్రభేదములను గుర్తించిరి. ఈ ప్రభేదము లన్నిటికిని వీరగాథలలో ఉదాహరణములు లభించుచున్నవి. అయినను వీరగాథలలో యుద్ధవీరమే ప్రచురముగా కానవగును. 'వీరము' అనగా 'యుద్ధవీరము' అనియే పలువురు లాక్షణికుల అభిప్రాయము. బాలచంద్రుని కారెంపూడి యుద్ధము యుద్ధవీరమునకు మహోత్కృష్టమగు ఉదాహరణము. రౌద్ర, బీభత్స, కరుణ, భయానక, హాస్య, శృంగార, అద్భుత రసములు వీరగాథలలో ఆయాస్థలములలో నాయకుని వీరమునకు పోషకముగా వర్ణింపబడుచుండును. శాంతరసమెల్లప్పుడును వీరమునకు విరోధరసమే! శాంత రస ప్రధానమగు గేయకథలు వీరగాథానామమునకు అనర్హములు. లాక్షణికులు తెల్పిన నాలుగు విధముల వీరరసాభాసములకు కూడ వీరగాథలలో దృష్టాంతము లున్నవి.

వీరగాథలలో వీరరసమే ప్రధానమైనను, కరుణరస ప్రధానములగు కథలు కూడ కాలక్రమమున నేర్పడినవి. పేరంటాండ్ర కథలన్నియును ఇట్టివే. బాలనాగమ్మ, గాంధారికథ, ధర్మాంగద చరిత్ర—పాముపాట మున్నగు వీరగాథలలో వీరరసముకన్న అద్భుత రసమే

పట్టిక – 10.

వీరగాథానుకరణములు



ప్రాధాన్యమును వహించుచున్నదని చెప్పవచ్చును. బీభత్స హాస్యరస ములు రెండును నాయక వీరమునకు పోషకములుగా మాత్రమేకాక, ప్రత్యేకముగా వీరగాథలలో వర్ణింప బడుచుండుట గమనింపవచ్చును.

వీరగాథాకవిత్వము - 'వారానువర్తనములు' (commonplaces)

మార్గ సాహిత్యమున ప్రబంధములవలె; దేశి సాహిత్యమున వీరగాథలన్నియును ఒకే మూసలో తయారయినట్లుండును. వీరగాథలన్నిటను ఒకే రకమగు కథాప్రణాళిక, ఒకే రకమగు వర్ణనలు, అలంకారములు, పదిబంధములు ఉండును. ఇట్లు వీరగాథలలో తరుచుగా కానవగు సమానాంశములను 'వీరగాథల వారానువర్తనములు' (ballad commonplaces) అందురు.

తెలుగు వీరగాథల కథాప్రణాళికలో వీరుడు తన తల్లిదండ్రులకు లేక లేక కలుగుట, బొంగరము లాడుట, ఆయాటలో ఆతని శౌర్యము ప్రకోపింపబడుట, శత్రువులపై దండెత్తి వెడలుట - మున్నగునవి సాధారణముగా నుండును. ఈ కథాప్రణాళికకు, ముఖ్యముగా బొంగరాలాటకు పల్నాటి వీరకథాచక్రములోని బాలచంద్రునికథ మూలమై యుండును.

ఇట్లు కథాకథనములో అతిప్రధానమైన ఒక కనిష్ఠాంశమును ఆంగ్లమున 'motif' అందురు. (దీనిని కన్నడములో 'ఆశయ', 'ప్రేరక' 'కథన ఘటక' అని భాషాంతరీకరణము చేసినారు). ఈ 'మోటిఫ్' నకు కథాగమనమును మార్చగలిగిన శక్తి యుండును. కథను చెప్పువాడు దీనిని మరచుటకు వీలులేదు. ఈ మోటిఫ్ పైన చెప్పినట్లు బొంగరాలవంటి ఒక సంఘటన కావచ్చును. లేదా సవతి తల్లి, పేదరాసి పెద్దమ్మ, కడగొట్టు కొడుకు, లేక కూతురు (వీరు సాధారణముగా మూడవ వారుగా కాని, ఏడవ వారుగా కాని

ఉందురు), విశేషమైన శక్తులు కలిగినచిలుక, కుక్క (బాలనాగమ్మ) పాము ధర్మాంగద చరిత్ర), గుఱ్ఱము (పల్నాటి వీరకథలలో అలరాజు గుఱ్ఱము 'నవరాల జిమ్మడు', పెద్దన్న బాదరాజు గుఱ్ఱము 'కారు బొల్లడు') కోడిపుంజు (పల్నాటి వీరకథలు) మొదలగు పాత్రలు కావచ్చును. లేదా మంత్రదండము, చంద్రాయుధము, ఎగిరెడి రత్న కంబళి, చెప్పులు, చావురానీయని తులసి వనమాల (బ్రహ్మనాయుడు అలరాజు మెడలో వేసినట్టిది) మొదలగు వస్తురూపమున నుండ వచ్చును. ఉదాహరణకు 'రాముడు క్రొత్తదుస్తులు ధరించి ఊరికి వెళ్ళెను' అను వాక్యము సాధారణ వాక్యము. దీనిలో మోటిఫ్స్ లేవు. అట్లుకాక "బాలనాగమ్మ కొడుకు ఏడు సముద్రములు దాటి వెళ్ళి మఱ్ఱిచెట్టు తొఱ్ఱలోనున్న చిలుకను పట్టి తెచ్చెను" అను వాక్యములో విశేషాంశములు కలవు. ఏడు సముద్రములు దాటుట, మఱ్ఱి చెట్టు, చిలుక అనునవి యిందలి 'కథన ఘటకములు' (motifs) ఇవి వీరగాథలకన్న జానపద కథలలో ఎక్కువగా నుండును. ప్రపంచము లోని వివిధ కథలలోని 'మోటిఫ్స్'ను అన్నిటిని 'motif index of folk-literature' అను పేరుతో stith thompson అను అమెరికను జానపద విజ్ఞానవేత్త ఆరు సంపుటములను ప్రకటించినాడు.

ఈ కథన ఘటకములు ఒక్కొక్కప్పుడు పదప్రయోగము నకు సంబంధించియు నుండవచ్చును. ఏ వీరగాథలోనైనను కోపమును వర్ణించునప్పుడు సాధారణముగా 'తెల్లని గుడ్లకు తెచ్చెరకతంబు' అను వారానువర్తనము ప్రయోగింపబడుచుండును. శోకమును వివరించు నపుడు "కుడికంటి వుదకాలు కుంభవరషములాయె, ఎడమకంటి వుద కాలు ఏరులై పారె" అని వర్ణింపబడుచుండును. ఇట్లే 'గళ్ళున నవ్వె', 'ఆగ్రుడై మండి', 'కండ్లజూచు', 'వినవయ్య చెప్పెదవిశదంబుగాను' 'అప్పుడు-ఆడెనొకమాట' వంటి పదములు వాక్యములు ప్రతి వీరగాథ లోను కానవచ్చును. 'కలికి కలికి గాంధారివేళ', రాయి రాయి కరిగే

వేళ' ఇత్యాదిగా రాత్రివర్ణన కొనసాగును. ఇట్టి వానిని 'శబ్దకథన ఘటకములు' (word motifs) అందురు.

విశేషణములు, విశేష్యములు త్రిప్పిత్రిప్పి చెప్పబడుచుండును. (ఉదా॥ "ఎండిదే బొంగరము పైడిదే జాలె, పైడిదే బొంగరము ఎండిదే జాలె)" ఎరుకలసాని వేషము, జంగము వేషము, చాల తరుచుగా వర్ణింపబడుచుండును. ప్రాచీనమైన సైన్యవర్ణనములో కూడ 'పరాసువారు, తుపాకులు, ఫిరంగులు' చెప్పబడును. యుద్ధవర్ణన, రణరంగ బీభత్సవర్ణన ఏ వీరగాథలోనైనను ఒకే విధముగానుండును 'నరుకుతవుంటే నల్లతెరసులు రాలుట, పొడుస్తవుంటే పొట్టపేగులు పడుట, అప్పుడు తిన్నా పప్పు అన్నమూ కుప్పలు తెప్పలగుట' ఇత్యాది వర్ణనలు ప్రతి వీరగాథలో నుండును. (ఈ వర్ణనలన్నింటికిని బొబ్బిలికథ మూలముగా కన్పట్టును) వీరపత్నులకు, వీరమాతలకు దుస్స్వప్నములు వచ్చినట్లు చెప్పబడును (ఇదియును'కథనఘటక'మే) వీరులు 'ఎండలకు ఎండిపట్టు డేరాలు, నీడలకు నీలిపట్టు డేరాలు' ఎత్తినట్లు పదేపదే చెప్పబడుచుండును (word motifs).

వీరుడు ఒక ప్రయాణము చేయునప్పుడు మార్గమధ్యమున నున్న ఊళ్ళ పేర్లన్నియును ఏకరువు పెట్టబడును. వీరుని సేవకుల పేర్లు, సంగాతకాండ్ర పేర్లు, జంతువుల పేర్లు వరుసగా పెద్ద పట్టికగా చెప్పబడును. సంఖ్యావాచకములలో ఏడు శబ్దమునకు ప్రాచుర్యము కానవగును. (number motif) కొన్ని వస్తువుల పేర్లు (చంద్రాయుధము, వెండికట్లకిన్నెర మొ॥), కొన్ని పట్టణముల పేర్లు (వాలుగొండ, దేవగిరి, ఓరుగల్లు మొ॥) పదేపదే వచ్చుచుండును. స్త్రీల స్నానవర్ణన, అలంకరణవర్ణన మున్నగునవి కూడ వారానువర్తనములే.

అలంకారములలో ఉపమాలంకారము హెచ్చు. తెలుగుబాషలోని సిసలైన సామెతలు, జాతీయములు, పలుకుబడులు, వీరగాధాకవిత్వ మున కొల్లలుగానుండును. ఇట్లు అన్ని వీరగాధలకును సమానమగు వారానువర్తనములే కాక, ఒక్కొక్క వర్గమునకు ప్రత్యేకమైన వారానువర్తనములును గలవు. వీరగాధల వారానువర్తనముల వలన నిరక్షరకుక్షులైన గాధాకారులు అనేక గాధలను జ్ఞప్తియందుంచు కొనగలుగుచున్నారు.

వీరగాథల భాష

వీరగాధల భాష జానపదుల వ్యావహారికభాష. ఇది సహజమై, సూటియై, సుందరమై, మధురాతి మధురమై దేశీయతను ప్రకిటించు జీవద్భాష. "అల్పాక్షరముల ననల్పార్థరచన కావించుటయె కాదె కవి వివేకంబు" అను పాల్కురికి సోమనాథుని సూక్తికి వీరగాధల భాష చక్కని యుదాహరణము. ఇది వ్యాకరణాలంకార నియమములకు కట్టువడక, అలతియలతిపదములతో అప్రయత్నముగా వెడలెడు వ్యావహారికభాష.

వీరగాధలలో అర్థాలంకారములే కాని శబ్దాలంకారము లుండవని చెప్పవచ్చును అర్థాలంకారములలోకూడ ఉపమాలంకారమే హెచ్చుగా వాడబడుచుండును. ఈ ఉపమాలంకారములు జానపదుల నిత్యజీవితములో తారసిలునట్టివి. దృష్టాంతము, రూపకము, స్వభావోక్తి, అప్రస్తుత ప్రశంసవంటి అలంకారములు చెదురు మదురుగా నుండును.

వీరగాధలలో ఇంపైన సామెతలెన్నియో కలవు. ఈ సామెతలకు రెండింతలు జాతీయములున్నవి. పలుకుబడులు, నుడికారములు, నానుడులు వీరగాధలలో అడుగడుగునను ప్రత్యక్షమగుచుండును. పదజాలములో నిఘంటువులకెక్కని అపూర్వదేశిపదము లెన్నియో కలవు. వైరిసమాసములును, అన్యదేశ్యములును కానవగును. వ్యావ

హారిక రూపముల ననుసరించిరయే సంధివంటి వ్యాకరణాంశములు కన్పట్టుచుండును. ఇంత వైవిధ్యముగల వీరగాధల భాషను గూర్చి భాషాశాస్త్రజ్ఞులు ప్రత్యేకముగా పరిశోధింపవలసియున్నది.

వీరగాథల ఛందస్సు

వీరగాధల ఛందస్సు లక్షణ గ్రంధములకుఅందునదికాదు తెలుగులో ద్విపదికారములును రగడ వికారములును అగు వీరగాథాచ్ఛందములున్నవి. శాసన ప్రమాణమును బట్టి తెలుగు ఛందస్సులలో తరువోజ ప్రాచీనమైనదిగా కన్పట్టును కాని, ఛందః పరిణామమును బట్టి పరిశీలించినచో "కిటతకిట, కిటతకిట, కిటతకిట, కిటతకిట" అని సాగు ఖండగతి అన్నిటికంటెను ప్రాచీనమైనదిగా తోచును. పూర్వకాలమున వీరగాధలన్నియు ఈ ఛందస్సులోనే ఉండెడివి. ఈ ఖండగతినుండి మంజరీ ద్విపద, ఈ మంజరీ ద్విపదనుండి ద్విపద, ఈ ద్విపద నుండి తరువోజ, తరువోజనుండి సీసము పరిణమించియుండును.

శక్తికధలలో ఖండగతి, పల్నాటి వీరకధలలో మంజరీ ద్విపద, కాటమరాజు కధలలో ద్విపద బహుళముగా గానవచ్చుచున్నది. వీరగాధలలోని ద్విపదకాని, మంజరీ ద్విపదకాని లాక్షణికులు చెప్పినట్లుగా ఇంద్ర సూర్యగణముల ప్రకార ముండవు. ఒకొక్కొక్క పాదమునకు ఐదు మాత్రలగణములుమూడు,మూడుమాత్రలగణముఒకటి 5 + 5 + 5 + 3 చొప్పున వీని రచన సాగును. యతి ప్రాసలు ఐచ్ఛికములే కాని నియతములు కావు. కాని, యతి సర్వత్ర పాటింపబడినదని చెప్పవచ్చును. ఇంద్రగణములలో 'భ' గణము, 'నల' గణము నాలుగు మాత్రలవే కావున, వీనికొక మాత్రను చేర్చి, 'భల', 'నలల' అను రీతిలో వీరగాథలలో ప్రయోగింప బడుచుండును. ఒక్కొక్కప్పుడు ఈ ద్విపద, మంజరీ ద్విపదలు శిథిలములపై ఖండగతిగా మారి

పోవుచుండును. ఈ ఖండగతి కూడ శిథిలమై మరింత సాగిపోవుటయు గలదు.

బొబ్బిలి వరుసలో ఒక్కొక్క పాదమున 8 + 8 + 9 (10) మాత్రలుండును. యతి ప్రాసలు కాకతాళీయములే కాని నిబద్ధములు కావు. ఈ బొబ్బిలి వరుసనుండి 8 + 8 మాత్రలొక పాదముగా ఒక వరుస, 8 + 9 (10) మాత్రలొక పాదముగా వేరొక వరుస పరిణమించినవి. కాంభోజ రాజు కథ, వరాహావతార చరిత్ర (పందికథ), చిన్నపరెడ్డి కథ మున్నగునవి 8 + 8 మాత్రలొక పాదముగా సాగు వీరగాథలు. బాలనాగమ్మకథ, లక్ష్మమ్మకథ, కమ్మవారి పణతి — వసల బాలరాజు కథ మున్నగునవి 7 + 9 (10) మాత్రలొక పాదముగా సాగు వీరగాథలు.

ముగ్గురు మరాటీల కథలోని వరుస, సర్వాయిపాపని కథలోని వరుస ప్రత్యేకములు. ముగ్గురు మరాటీలకథ వరుసను 'సై సై వరుస' అందురు. ఇందు పాదమునకు 12 మొదలుకొని 15 మాత్రల వరకును ఉండునట్లుగా కొన్ని పాదములు చెప్పి, చివర 14 మొదలుకొని 16 వరకును మాత్రలుండునట్లుగా ఒక్క పాదముతో ముక్తాయింపు చేయబడును. ఈ వరుసలోని పూర్వపాదములు ఇట్లు విరుగుచుండును. 8 + 4 = 12; 8 + 5 = 13; 9 + 5 = 14; 10 + 5 = 15. ఈ వరుసలోని ముక్తాయింపు పాదము ఇట్లు విరుగును. 8 + 5 = 14, 9 + 6 = 15; 10 + 6 = 16 వీనిలో 8 మాత్రల గణము 3 + 5 గా కాని, 4 + 4 గా కాని విరుగును. 9 మాత్రల గణము 3 + 3 + 3 గా విరుగును. 10 మాత్రల గణము 5 + 5 గా విరుగును.

ఇక సర్వాయి పాపని కథ వరుసను 'ఏల వరుస' యని చెప్పవచ్చును. ఇందు 7 + 7 = 14 మాత్రలొక పాదముగా రెండు పాదములును, 7 + 9 = 16 మాత్రలొక పాదముగా మరి రెండు పాద

సులును చెప్పబడును. మూడవ పాదము చివర 9 మాత్రల సంబోధన మొకటి అధికముగా నుండును. యక్షగానములలో సుంకరి కొండడు — గొల్లభామల ఏలలు ఇట్లే ఉండును.

ఒక ఖండగతి పాదము, ఒక ద్విపద మంజరి పాదము కలిసి హరిహరీ పదముల వరుస యేర్పడినది. దీనిని 'జంపె వరుస' అనియు, 'జముకుల వరుస' అనియు పిలుతురు : దీని గణముల నిట్లు నిరూపింప వచ్చును :

$$5+5+5+5$$
$$5+5+5+5$$

యతి ప్రాసలును, ప్రాసయతులును ఇందు గానవగును

3 + 5 + 5 + 3 మాత్రలొక పాదముగా అంత్య ప్రాసలతో ఆట తాళమున సాగెడి రచనలు 'శారద పదము' లనబడును ఈ శారద వరుసలో ఒక్కొక్కప్పుడు మొదటి మూడు మాత్రల గణము లోపించి 5 + 5 + 3 గా రచన సాగుటయు గలదు.

8 + 8 + 9 (లేదా 10) అను బొబ్బిలి వరుసకు యతిప్రాసలు, అంత్య ప్రాసలు ఏర్పడుటచే 'జంగం రగడ' ఏర్పడి యుండును. లేదా మహారాష్ట్రుల 'గజల్, డోరా, డోరాగజల్ మట్టు' అను ఛందస్సుల ప్రభావముచే ఈ జంగం రగడ పుట్టియుండవచ్చును. యక్షగానములలో ప్రయుక్తములైన పై ఛందస్సులు అచ్చముగా జంగం రగడ వలెనే యున్నవి.

వీరగాథానుకరణములగు బుఱ్ఱ కథలలో బొబ్బిలి వరుస — తద్భేదములు, సై సై వరుస, సర్వాయి పాపని వరుస, జముకులవరుస, శారదవరుస మున్నగునవి అన్నియును గానవచ్చుచున్నవి.

తెలంగాణమున ప్రసిద్ధికెక్కిన మియాసాబు కథ, కొమిరెల్లి మల్లన్న కథ మున్నగు వానిలో త్రిశ్రగతి (3 + 3 + 3 + 3) కాన నగును. నల్ల తంగాళ్ కథకూడ త్రిశ్రగతిలోనే సాగినది. సుబ్బిరెడ్డి కథ రూపకగతి (6 + 6 + 6 + 6) లో నున్నది.

వీరగాథానికలలో త్రిశ్ర, చతురశ్ర, ఖండ, రూపక, మిశ్ర, ఆది గతులన్నింటికిని ఉదాహరణములు లభించుచున్నవి. గుంటూరు ఆదెమ్మపాట, మరుట్ల చిన్నమల్లేసు పాట, గడేకల్లు నాగిరెడ్డి పాట మున్నగునవి త్రిశ్రగతిలో నున్నవి. సిద్దాపురం కట్టుపదము చతుశ్ర గతి (4 + 4 + 4 + 4). ఖండగతి (5 + 5 + 5 + 5) లో నున్న లఘువీరగాథలు పెక్కు గలవు. లలి కట్టుపదము, వానదేవుని పాట, సీతమ్మ చెర, నల్లగొండ పాట మున్నగునవి అన్నియును ఖండగతిలోనే సాగినవి. త్రిశ్రగతికి రెట్టింపు రూపకగతి. ఉద్దాల సుబ్బులు పాట, అల్లుడు పాట, మల్లన్నపాట మొదలగునవి రూపకగతికి ఉదాహరణములు. మిశ్రగతి (7 + 7 + 7 + 7) లో నడచిన పాటలు 'అప్పలాపురం చెన్నారెడ్డి పాట, గుత్తాల గోపిరెడ్డి పాట, మొదలగునవి బుడ్డా వెంగళరెడ్డి పాట, పోట్ల బూదయ్య పాట ఇత్యాదులు ఆదిగతి (8 + 8 + 8 + 8) కి చెందినవి. చతురశ్రగతికి రెట్టింపు ఆది గతి.

లాక్షణికులు చెప్పిన నవవిధ రగడలకును వీరగాథల వరుసలకును మిక్కిలి సన్నిహిత సంబంధమున్నది. హయప్రచార, తురగవల్గన రగడలు - త్రిశ్రగతికిని, మధురగతి, హరిగతి రగడలు - చతురశ్ర గతికిని; ద్విరదగతి, జయభద్ర రగడలు - ఖండగతికిని; హరిణగతి, వృషభగతి

రగడలు - మిశ్రగతికిని - సరిగా సరిపోవును. ఈ రగడలకు కన్నడిగుల షట్పదులతో గూడ పోలికలున్నవి.[8]

---

8. (1 శరషట్పది : 4 + 4
4 + 4
4 + 4 + 4 + 2
అట్లే ఉత్తరార్ధము.

(2) కుసుమ షట్పది : 5 + 5
5 + 5
5 + 5 + 5 + 2
. . . .

(3) భోగషట్పది : 3 + 3 + 3 + 3
3 + 3 + 3 + 3
3 + 3 + 3 + 3 + 3 + 3 + 2
. . . .

(4) భామినీ షట్పది : 3 + 4 + 3 + 4
3 + 4 + 3 + 4
3 + 4 + 3 + 4 + 3 + 4 + 2
. . . .

(5) పరివర్ధినీషట్పది :
4 + 4 + 4 + 4
4 + 4 + 4 + 4
4 + 4 + 4 + 4 + 4 + 4 + 2
. . . .

(6) వార్ధక షట్పది :
5 + 5 + 5 + 5
5 + 5 + 5 + 5
5 + 5 + 5 + 5 + 5 + 5 + 2
. . . .

పల్నాటి వీరకథలలోను, కాటమరాజు కథలలోను యతి ప్రాసలు చక్కగా పాటింపబడినవి. కొన్ని కదలలో మాత్రాగణములు శిధిలములైనను యతిప్రాసలకు భంగము వాటిల్లలేదు. యతి భంగముగా తోచుపదములలో జానపదుల ఉచ్చారణను పరిగణింప వలసియున్నది యతిభంగమును వారించుటకై జానపద కవులు అప శబ్దములను సహితము ప్రయోగించిరనుటకు దృష్టాంతములున్నవి. అఖండయతి, ద్విప్రాస, త్రిప్రాస, మున్నగునవి వీరగాథలలో అచ్చటచ్చట కానవచ్చును.

గాథాగానము-సంగీతము

పాడబడుట వీరగాథల ప్రధాన లక్షణము. కాని గాథాగానము గొంతు మంద్రస్థాయినుండి తారస్థాయికెత్తినను ఎక్కువ రాగభేదములను చూపక, ఛందస్సును సూచించు వైవిధ్యముతోమాత్రమే పాడ వలెను. స్వరముతో అక్షరములను మ్రింగివేయక స్పష్టముగా నుచ్చరింపవలెను. వీరగాథలు గేయరూపమున నున్నను, వీనిలో 'ధాతువు' (సంగీతాంశము) కన్న 'మాతువు' (సాహిత్యాంశము) ప్రధానమైనది. వీరగాథల ఛందస్సంతయు సంగీత శాస్త్రములోని 'గతి' లేక 'జాతి' భేదములలో ఇమిడిపోవును. కావున వీరగాథలు, తాళ ప్రధానములని చెప్పవచ్చును. స్వరములలో సప్తస్వరము లుండవు కాని, ఒకటి రెండు స్వరములుండును.

వీరగాథలు ఎక్కువగా అట (ఆట) తాళములోను, ఆదితాళములోను సాగుచుండును. యుద్ధఘట్టములందు ఏకతాళముపడును. జంపె, త్రిపుట, రూపకము, జుల్వ, కురుజంపె మొదలగు తాళములును సందర్భమును బట్టి ప్రయోగింపబడుచుండును. ఇట్లు వీరగాథలు తాళప్రధానములగుటచే వీనిని పాడుటకు తట్టు వాద్యములను విశేషముగా నుపయోగింతురు. పంబజోడు, గుమ్మెటలు మొదలగునవి వీర

గాథలలోని తాళమును, తిత్తి, తంబురవంటి వాద్యములు వీరగాథల శ్రుతిని నిలుపుచుండును.

సాంప్రదాయిక వీరగాథలలో ఆయా పేర్లతో రాగములు లేకపోయినను, రసానుగుణముగా వరుసలను మార్చుటకలదు. జంగం కథలలోను, బుఱ్ఱకథలలోను రాగచ్ఛాయలు స్పష్టముగా నున్నవి. విషయ ప్రధానమగు ఘట్టములలో దేవగాంధారి రాగమును, ప్రశ్న కకు ముందుండెడి విచారమును సూచించుటలో తోడిరాగమును, దుర్భర శోకమును వ్యక్తపరుచునప్పుడు ఫీలు రాగమును; రౌద్ర రసపోషణములో శ్రీరాగమును బీభత్స భయానక రసములలో మోహన రాగమును, సంతోషమును సూచించునప్పుడు శంకరా భరణ, ఆనందభైరవి రాగములను ఉపయోగించుట పరిపాటి. జంగం కథలలో ఆటతాళము, బుఱ్ఱకథలలో ఆదితాళము హెచ్చుగా కాన వచ్చుచున్నది.

సంగీతాంశమును బట్టి వీరగాథలను మూడు విధములుగా వర్గీ కరింపవచ్చును : (1) ఒకే వ్యక్తిపాడు వీరగాథలు, (2) ఒక వ్యక్తి పాడుచుండగా ఇద్దరు ముగ్గురు వంతపాడు వీరగాథలు, (3) అంద రును కలిసిపాడు వీరగాథలు. తెలుగు వీరగాథలలో ఎక్కువ భాగము రెండవ వర్గమునకు చెందునని చెప్పవచ్చును. కిన్నెర కథలు మొదటి వర్గమునకును; కోలాటపు కోపులుగాపాడు లఘువీరగాథలు మూడవ వర్గమునకును ఉదాహరణములు తక్కినవన్నియును రెండవ వర్గము నకే చెందును. వీరగాథలలోని సంగీతమును గూర్చి సంగీత విద్వాంసు లింకను శోధింపవలసియున్నది. పాశ్చాత్య దేశములలోవలె వీరగాథల సంగీతమును చిత్రించి చూపుట కూడ అత్యావశ్యకము.

ఇక వీరగాథల వైశిష్ట్యమును గూర్చియు, ఆంధ్రదేశములోని వివిధగాథాకారులను గూర్చియు, వీరగాథల క్షీణతాకారణములను

గూర్చియు, వీరగాథల సేకరణము-పరిరక్షణములను గూర్చియూ స్థూలముగా చర్చింతము.

వీరగాథల వైశిష్ట్యము

వీరగాథల వైశిష్ట్యమును అనేక విధములుగా నెన్నవచ్చును. వీరగాథాప్రక్రియ ప్రపంచమున ప్రతి సాహిత్యమందును స్వతంత్రముగా పుట్టిన ప్రక్రియ. ఇవి యితిహాస కవిత్వము (epic poetry) నకు మూలకందము. వీరగాథలు నిసర్గమనోహరములు. సహజత్వమే వీనికి ప్రాణము. ఒక దేశములోని వీరగాథలన్నియును ఆదేశ సంస్కృతిని పట్టియిచ్చు జాతీయతా చిహ్నములుగా నుండును. దేశస్వాతంత్ర్యమును కాపాడుకొనుటకు ప్రజలలో వీరగాథాగానము అత్యావసరము. వీరగాథలు దేశమునకు గర్వకారణములు. ఇవి ప్రజాజీవితమును మణిదర్పణములవలె ప్రతిబింబింపజేయును.

నవరసములలోకెల్ల విశిష్టమైన వీరరసముచే వీరగాథలు నిండి యుండును. ఎన్నడో చనిపోయిన వీరులు గాథాగానముచే మరల పునరుజ్జీవితులగుదురు, శ్రోతలమనో నేత్రములకు ప్రత్యక్షమగుదురు. తెలుగు సాహిత్యమంతయు సంస్కృత పరివర్తనమే అను నిందను బాపగల ఒకే ఒక సాధనము వీరగాథాకవిత్వము.

వీరగాథలకు మూడు మహత్తర శక్తులున్నవి : (1) సర్వజనాకర్షణశక్తి-ఇవి సరళముగానుండి సర్వజనులను ఆకర్షించును. (2) సంఘసంచాలకశక్తి—వీరగాథలు సంఘమును సంచలింపజేసి మహావిప్లవములను సృజింపగలవు. (3) విచిత్రానుభూతిదాయశక్తి—ఇవి శ్రోతలకు విచిత్రమగు ఆత్మీయానుభూతి నొసంగగలవు.

దేశదేశములలో వీరగాథలవలన శిష్టకవులు ప్రభావితులైనారు. వీరగాథలవలన భాషకు సహజత్వము, జీవము కలుగును. కొన్ని

సాంఘిక ప్రయోజనములును నెరవేరగలవు. వీరగాధలు 'విధిబలీయము, మానవుడు నిమిత్తమాత్రుడు' అను నీతిని నిశ్శబ్దముగా ధ్వనింపజేయును.

గాథాకారులు

వీరగాధలను పాడు దేశద్రిమ్మరులైన గాయక భిక్షువులను 'గాథాకారు'లనియు, 'గాదకు'లనియు పిలువవచ్చును. ఈగాథాకారులకు వివిధ భాషలలో వివిధ నామములున్నవి . Minstrels (english), Jongleurs (French), scops (old english), Bards (irish), Skald (seandinavian), minnesingers (German), Troubadows (Spanish), రావీ (అరేబియన్), చారణులు (హిందీ), భోపాలు, మిరోసీలు (రాజస్థానీ), రావత్ (మధ్యప్రదేశ్), వృత్తి గాయకరు (కన్నడము), జంగములు (తెలుగు).

నేడు బిచ్చగాండ్రుగా మారిన ఈ గాధకుల చరిత్రలో నాలుగు ఘట్టములున్నవి. మొదట వీరశిఖామణులగు రాజులు తమ సాహస కృత్యములను తామే గానమొనర్చు కొనెడివారు. తరువాత తమ సాహసములను కీర్తించుటకు ప్రత్యేకముగా భట్టులను నియమించు కొనిరి. కాలక్రమమున రాజ్యములంతరింపగా, ఈ భట్టులును వంది మాగధులును రాజ్యములను కోల్పోయిన ఆయా కులముల వారిని యాచించుచు 'యాచకు'లను పేరుతో వ్యవహరింపబడుచుండెడివారు. పాశ్చాత్య నాగరకతా ప్రభావమున ఈ యాచకులకు మన సంఘములో నీచస్థానమేర్పడి అనాదరణము హెచ్చినది. ఫలితముగా వీరు అన్ని కులముల వారిని యాచించుచు, సంచారగాయక భిక్షువులుగా మారి పోయిరి. కొందరు తమ కులవృత్తిని విడనాడి అన్యవృత్తులను స్వీకరించిరి

ఆంధ్రదేశమున ఈ సంచారగాయక భిక్షువులు ఎలురకముల వారున్నారు : బవనీలు, పంబలవారు, వీరవిద్యావంతులు, కొమ్ముల

పాదు, పిచ్చుకుంట్లు, పూసల బలిజలు, శారదాకాండ్రు, వీరముష్టులు జంగములు, దాసరులు, గరుడ స్తంభం దాసరులు, భాగవతులు, బీరన్నలవారు, సుద్దుల గొల్లలు, గంగిరెద్దులవారు, బాలసంతువారు, బుడబుక్కలవారు, చిందు మాదిగలు, జోగులవారు, జక్కులవారు, డక్కలవారు, మాష్టీలు, బొమ్మలాటగాండ్రు మొదలగువారుకలరు. ఈ గాథాకారులు అతిప్రాచీన కాలమునుండియు తెలుగు నాట వ్యాపించియుండిరనుటకు శ్రీనాథుని క్రీడాభిరామము, పాలవేకరి కదిరీపతి (1650) 'శుకసప్తతి', అయ్యలరాజు నారాయణామాత్యుని (1750) 'హంసవింశతి' మున్నగు కావ్యములు సాక్ష్యమిచ్చుచున్నవి. ఈ గాథకులయందు ముఖస్థరూపమున ఎన్నియో వీరగాథలున్నవి. నాగరకతా ప్రభావముచే అవి నశింపకముందే రక్షించుకొనవలసిన బాధ్యత ప్రతి ఆంధ్ర సాహిత్య తపస్వికిని గలదు!

క్షీణతా కారణములు

ఆధునిక కాలమున వీరగాథలు నశించిపోవుచున్నవి. ఈ నశింపునకు అనేక కారణములున్నవి. ప్రౌఢ కావ్యములను మరగిన పండితుల అలక్ష్యము దీనికి ప్రథమ కారణము. పండితులు దేశికవితలను నిరసించుట ప్రాచీన కాలమునుండియుగలదు ఇట్టి నిరసనమువలననే మన ప్రాఙ్నన్నయముగములోని దేశికవితలు రూపుమాసినవి. వీరగాథల యెడ పండిత పరిహాసము పాశ్చాత్య దేశములందును గానవచ్చుచున్నది. ప్రాచీనులలో కొందరు మాత్రము వీని ప్రాశస్త్యమును గుర్తించినారు. మొత్తముపై వీరగాథలను పొగడిన వారికన్న తెగడిన వారి సంఖ్యయే యెక్కువ. వీరగాథలు కూడ సాహిత్యమున నొక ప్రధాన భాగమని మరచుటచేతను, నిరక్షరాస్యులనుద్దేశించి చెప్పబడిన జానపద కవిత్వమును ప్రౌఢకవిత్వముతో పోల్చిచూచుటవలనను వీర గాథలయెడ విద్వాంసులకిట్టి నిరసన భావము కలిగియుండును.

మహాకవులు వీరగాథారచనము కావించ కుండుట వీరగాథల క్షీణతాకారణములలో రెండవది. తెలుగులో ఒక్క శ్రీనాథుడు, ఆంగ్లమున ఒక్క గోల్డ్‌స్మిత్ మాత్రమే వీరగాథారచన చేసిన మహాకవులు. తక్కిన కవులెవ్వరును ఇట్టి ప్రయత్నము చేసినట్లు కానరాదు. వీరగాథలను ప్రకటించుటలో పండితులు అనేకములగు మార్పులను చేయుటవలన కూడ అవి నశించుచున్నవని చెప్పవచ్చును. ముద్రించుట వలన వీరగాథలు నశించిపోవునని తలంచు విమర్శకులు పాశ్చాత్య దేశములలోని ప్రాచ్యదేశములలోను కూడ గలరు. కాని నాకిది సమంజసముగా తోపదు. వీరగాథలోని సాహిత్యాంశమును మాత్రమే ముద్రించినచో వారు చెప్పిన నష్టము కలుగును గాని, సంగీతాంశమును సహితము వెదల పరచినచో అట్టి నష్టము కలుగ జాలదు.

నాగరకత వీరగాథలకు పరమశత్రువు. సంఘము నాగరకమైన కొలది అందలి జానపద కవిత్వము నశించును. నేటి చలన చిత్రములు, నిమ్నజాతులలో క్రైస్తవ మత ప్రబోధము, జాతరలను కోడి పందెములను ప్రభుత్వము నిషేధించుట, మౌఖిక వీరగాథలను ప్రకటించుటకు ఇష్టపడని గాథాకారుల మూర్ఖత్వము, విశ్వవిద్యాలయముల మౌనము, ఇత్యాదులు వీరగాథల క్షీణతాకారణములలో మరికొన్నియని నా విశ్వాసము.

సేకరణ - పరిరక్షణ

జానపద సాహిత్య పరిశోధన మనగా మాటలు కాదు. వీరగాథా సంచయనము అష్టకష్టములతో కూడిన పని. నిరక్షర కుక్షులును, మూర్ఖులును, దేశద్రిమ్మరులును, విపరీతమగు త్రాగుబోతులును అగుగాథా కారులతో వేగుటకు ఓర్పు కావలెను. భారతదేశములోని వివిధ ప్రాంతముల జానపద సాహిత్యమును ఉద్ధరించుటలో శ్రీరామనరేశ్ త్రిపాఠీగారును, తెలుగు జానపద గేయములను సేక

రించుటలో (శ్రీ) నేదునూరి గంగాధరంగారు ఆచార్య బి. రామరాజు గారును ఎన్ని కష్టములకు లోనయిరో నేను అనుభవ పూర్వకముగా తెలిసికొంటిని. ఎన్ని కష్టములున్నను వీరగాథాసంచయనము కొనసాగింప వలసినదే. లేనిచో ఈ సాహిత్య మంతయు నశించి పోగల ప్రమాద మున్నది.

జానపద సాహిత్య సంచయనమున మిక్కిలి మెలకువను ప్రదర్శింపవలెను. H. M. Belden అను అమెరికను విమర్శకుడు జానపద కవిత్వమును సేకరించువారు ముఖ్యముగా గమనింపవలసిన ఆరు విషయములను తెల్పినాడు :

1. గాథకుని నోటినుండి పాట లేదా వీరగాథఎట్లువచ్చినదో సరిగా అట్లే వ్రాయవలెను. (తప్పుడు, అర్థము లేని మాటలు మొదలగునవి యథాతథముగా వ్రాయవలెను).

2. పాటను లేదా వీరగాథను ఎప్పుడు ఎక్కడ ఎవరి నుండి సంపాదించితిమో గుర్తింపవలెను.

3. వీరగాథను గాథాకారుడు పాడుచుండగా వ్రాసితిమో, లేక చదువు చుండగా వ్రాసితిమో, లేక ఏదైన వ్రాతప్రతి నుండి వ్రాసితిమో తెలుపవలెను.

4. ఆగాథాకారుడు ఈ వీరగాథను ఎక్కడ ఎవరినుండి నేర్చెనో తెలిసి కొనవలెను.

5. గాథకుని కులమును, పూర్వీకులను, స్వస్థలమును గుర్తింపవలెను.

6. గాథకుడు ముద్రిత వీర గాథను గూర్చి తెలిసికొనెనో లేదో పరిశీలింపవలెను.

ఈ ఆరు విషయములను దృష్టియందుంచుకొనినపుడే వీరగాథ లను నిర్దుష్టముగా సేకరింపగలము.

రామనరేశ్ త్రిపాఠిగారు, ఆచార్యదేవేంద్ర సత్యార్థిగారు, భారతదేశమున వివిధ ప్రాంతముల జానపద సాహిత్యమును సేకరించి నారు. తెలుగులో మొట్ట మొదట వీరగాథలను సేకరించిన మహాను భావుడు సి. పి. బ్రౌను దొర. ఇతడు క్రీ. శ. 1842 లో ఒక జంగ మును నెల రోజుల పాట తనయింట నుంచుకొని, అతనిచే బొబ్బిలి కథను, కొమార రాముడి కథను, కాకమ్మకథను పాడించి వ్రాయించి నాడు. 1874 లో J. A. Boyle దొరగారు సర్వాయి పాపడు కథను సేకరించినారు. 19 వ శతాబ్ది ఉత్తరార్ధమునుండి వీరగాథలు ముద్రింప బడుట ప్రారంభమైనది. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు, చేకుమళ్ళ కామేశ్వరరావుగారు, హరి ఆదిశేషువుగారు, ఆచార్య బి. రామరాజు గారు, ఆచార్య తిమ్మావఝ్ఝుల కోదండరామయ్యగారు, ఆచార్య తూమాటి దోణప్పగారు, డా. నాయని కృష్ణకుమారిగారు తెలుగు వీరగాథలను గూర్చి ప్రశస్తమగు కృషిని సల్పియున్నారు. ప్రస్తుతము అమెరికాలోని విస్కాన్‌సిన్ విశ్వవిద్యాలయమునకు చెందిన శ్రీ జీన్ హెచ్. రోఘేర్ (Gens Roghair) అను నాతడు పల్నాటి వీరకథ లను గూర్చి కూలంకషముగా పరిశోధన చేయుచున్నాడు. రేడియో శాఖవారు కూడ తెలుగు జానపద సాహిత్యమును ప్రత్యేక శ్రద్ధతో ప్రోత్సహించుచున్నారు.

ఈ మహత్తర జానపద సాహిత్యమును సంరక్షించుకొనుటకై పెద్దలు కొన్ని సూచనలు చేసియున్నారు. వీరగాథలను సేకరించు

టలో కేవలము సాహిత్యాంశమునే కాక సంగీతాంశమును కూడ పదిల పరుచుకొనవలెను. సంప్రదాయములు నశించి పోకుండ నుండుటకై తద్గాయక భిక్షువులను ప్రోత్సహింపవలెను. ముద్రించుటచే వీరగాథలు నశించిపోవునని కొందరి భయము. కాని కేవలము సాహిత్యమునే కాక సంగీతాంశమును గూడ ముద్రించినచో ఈ భయము నకు తావుండదు. ప్రభుత్వము, సాహిత్య సంస్థలు వీరగాథల సేకరణమునకు నడుము కట్టవలెను !

——:o o:——